నిషేధ ప్లాస్టిక్‌ను వాడితే కఠిన చర్యలు

- షాద్‌నగర్ మున్సిపల్ కమిషనర్ వెంకన్న

- దుకాణాల్లో ఆకస్మికంగా తనిఖీ చేసిన మున్సిపల్ అధికారులు

షాద్‌నగర్, నవంబర్ 25, (ప్రభాతవార్త) :

రాష్ట్ర ప్రభుత్వం పర్యావరణాన్ని దృష్టిలో పెట్టుకొని ప్లాస్టిక్ వాడకాన్ని క్రమంగా నిషేదిస్తుందని, నిషేదిత ప్లాస్టిక్‌ను వినియోగించిన వారిపై కఠిన చర్యలు తీసుకుం టామని షాద్‌నగర్ మున్సిపల్ కమీషనర్ వెంకన్న అన్నారు. శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వం పిలుపు మేరకు షాద్‌నగర్ మున్సిపల్ పరిధిలోని పలు బేకరీలను, హోటళ్లను మున్సిపల్ అధికారులు ఆకస్మి కంగా తనిఖీలు నిర్వహించారు. శుక్రవారం నిర్వహించిన తనిఖీల్లో సుమారుగా 15 దుకాణాల్లో ప్లాస్టిక్ కవర్లు లభించడంతో వారికి పెనాల్టీలు వేసి వాటిని సీజ్ చేశారు. అనంతరం దుకాణం యాజమా నులను హెచ్చరించి మళ్లీ పునరావృతం అయితే దుకాణాలను సీజ్ చేస్తామని హెచ్చరించారు. అనంత రం ఆయన స్థానిక మీడియాతో ఆయన మాట్లా డుతూ..... పర్యావరణానికి హాని కలిగించే ఈ ప్లాస్టిక్ వాడాకాన్ని రాష్ట్ర ప్రభుత్వం క్రమంగా నిషేదిస్తుం దని అన్నారు. మొదటగా 75 మైక్రాన్ల ప్లాస్టిక్ వరకు నిషేదించిందని, అనంతరం 50 మైక్రాన్ల వరకు నిషేదించిచడం జరిగిందని అన్నారు. రాబోయే రోజు ల్లో ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిషేదిస్తామ న్నారు. వినియోగదారులు, కొనుగోలు దారులు పర్యావ రణాన్ని రక్షించడానికి సహకరించాలని ఆయన కోరారు. అదేవిధంగా నాణ్యత ప్రమాణాలను పాటించని హోటళ్ల పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేస్తు న్నామని హోటళ్లలో నాణ్యత ప్రమాణాలు పాటించకపోతే హోటళ్లను సీజ్ చేస్తామని అన్నారు. ప్రజలు సహితం ప్లాస్టిక్ సంచులకు బదులుగా ఇతర సంచులను వినియోగించాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ప్రభుత్వ నిబంధనలు అతిక్రమించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు.కార్యక్రమంలో మున్సిపల్ కార్యాలయ అధికారులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అడవిజంతువులను వేటాడి చంపిన 17మందిపై కేసు

-పరారీలో నిందితులు -ఆలస్యంగా వెలుగు చూసిన వైనం

పెద్దెముల్,నవంబర్ 25ప్రభాతవార్త :

అడవి జంతువును వేటాడి చంపిన కేసులో 17మందిపై కేసు నమోదైన సంఘటన మండల పరిధిలోని ఆత్కూర్ తండా అడవిలో చోటుచేసుకుంది.ఆలస్యంగా వెలు గులోకి వచ్చిన సంఘటనకు సంభందించి అటవీసెక్షన్ అధికారి భాగ్య కథనం మేరకు..పెద్దేముల్ మం డలం ఆత్కూర్ తండాకు చెందిన 17 మంది అడవి జంతువులు వేటాడి మాంసాన్ని పంచుకున్నారు.ఈ విషయం తమకు సమచారం రావడం తో విచారణ చేపట్టి మాంసాన్ని స్వాదీనం చేసుకోవడం జరిగిం ద న్నారు.అయితే అది జింక మాంసమా లేక అడవి గొర్రె మాంసమా అనే విషయమై తెలుసుకునేందుకు మాంసాన్ని ల్యాబ్‌కు పంపించామని అధికారి తెలిపారు.సంఘటనపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.నిందితులను పట్టుకునేందుకు ప్రయత్నించగా 17 మంది పరారీలో ఉన్నారని తెలిపారు.ఇదిలావుండగా వేటాడి చంపిన జంతు మాంసం పంపకాల్లో తేడా రావడంతో విషయం బయటకు వచ్చినట్లు తెలుస్తుండగా అది జింక మాంసమా లేక అడవి గొర్రె మాంసమా అనే విషమై అటవీశాఖ అధికారులు తర్జన భర్జన పడుతున్నట్లు సమాచారం

యాచారంలో మైనింగ్ భూతాన్ని తరిమికొడదాం: ఎంపిపి

యాచారం, నవంబర్ 25 ప్రభాతవార్త : యాచారం మండలంలో మైనింగ్ జోన్ ఏర్పాటు విషయమై నేడు నిర్వహించే ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమంలో మండల ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని మైనింగ్ భూతాన్ని తరిమికొట్టాలని ఎంపిపి కొప్పు సుకన్య భాషా అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత కొద్ది రోజుల నుండి ప్రభుత్వం యాచారం మండలాన్ని మైనింగ్ జోన్‌గా ప్రకటించాలని అనేక ప్రయత్నాలు చేస్తుందన్నారు. ఈ విషయంలో మొదటి నుండి మండల పరిషత్ అధ్యక్షురాలిగా మైనింగ్ జోన్‌కు వ్యతిరేకంగా అనేక పోరాటాలు చేసిన ట్లు ఆమె తెలిపారు. జిల్లా పరిషత్‌లో అనేకమార్లు మైనింగ్‌కు వ్యతిరేకంగా నా వాణిని వినిపించడం జరిగిందన్నారు. ఈ విషయమై పలుమార్లు జిల్లా కలెక్టర్‌తో వాగ్వివాదానికి దిగినట్లు తెలిపారు. ఇటీవల ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డికి తాను బిజెపి పక్షాన ప్రజల శ్రేయస్సే ప్రధాన లక్ష్యంగా మైనింగ్ జోన్‌కు వ్యతిరేకంగా వినతిపత్రం అందజేసినట్లు ఆమె తెలిపారు. మైనింగ్ జోన్ కోసం ఏర్పాటు చేసిన టెంట్లను టిఆర్ఎస్ నాయకులు కూల్చివేసినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఇదే తరహాలో ఫార్మాసిటీని అడ్డుకుందామని ఆమె పిలుపునిచ్చారు.

ఓటరు నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

-మేడ్చల్ జిల్లా కలెక్టర్ హరీశ్

-నేడు, రేపు జిల్లా వ్యాప్తంగా ఓటరు నమోదుకు ప్రత్యేక క్యాంపులు

-బిఎల్‌ఓలు అందుబాటులో ఉండి ఓటర్ల నమోదు ప్రక్రియను చేపట్టాలి

-వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్‌రాజ్

మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ నుంచి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా అదనపు కలెక్టర్ నర్సింహ్మారెడ్డి, డిఆర్ఓ లింగ్యానాయక్, పలువురు జిల్లా అధికారులు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి నవంబరు 25, ప్రభాతవార్త

జిల్లా వ్యాప్తంగ ఈ నెల 26,27తేదీల్లో, డిసెంబరు 3,4తేదీల్లోనూ ఓటరు నమోదు కోసం ప్రత్యేక క్యాంపులు నిర్వహిస్తున్నట్లు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సంబంధిత అధికారులకు, బిఎల్‌ఓలకు మేడ్చల్ జిల్లా కలెక్టర్ హరీశ్ సూచించారు. అయితే శుక్రవారం నగరం నుంచి రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్‌రాజ్ వీడియో కాన్ఫరెన్స్‌ను నిర్వహించి ఓటరు నమోదు విషయంపై జిల్లా కలెక్టర్,అదనపు కలెక్టర్, ఈఆర్ఓలకు పలు సూచనలు చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా అదనపు కలెక్టర్ నర్సింహ్మారెడ్డి,డిఆర్ఓ లింగ్యానాయక్, జిల్లా సహకార అధికారి శ్రీనివాస్‌మూర్తి, కలెక్టరేట్ ఎఒ వెంకటేశ్వర్లు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. ఓటరు నమోదు సందర్భంగ జిల్లా కలెక్టర్ హరీశ్ మాట్లాడుతూ మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా వ్యాప్తంగ శని, ఆదివారం రోజుల్లో ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమాన్ని నిర్వహించటానికి ప్రత్యేకంగ క్యాంపులు నిర్వహిస్తున్నట్లు, బూత్ లేవల్ అధికారులు తప్పకుండ అందుబాటులో ఉండి ఓటరు నమోదు ప్రక్రియను చేపట్టాలన్నారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాలు, సూచనల మేరకు ఈ నెల 26,27తేదీల్లో జిల్లా వ్యాప్తంగ ప్రత్యేకంగ ఓటరు నమోదు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నందున ఓటు హక్కులేని యువతీ,యువకులు ఈ క్యాంపులలో ఓటరుగా పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. ఓటరు జాబితా ప్రత్యేక సవరణ2023లో భాగంగ శని,ఆదివారం రోజులలో ప్రత్యేకంగ ఓటరు నమోదు చేస్తున్నట్లు, 18సంవత్సరాలు నిండిన వారు ఓటర్లుగా పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. గ్రామాల్లో, పట్టణాల్లోని పోలింగ్ కేంద్రాల వద్ద ఉదయం 10గంటలకు తప్పనిసరిగ బిఎల్‌ఓలు చేరుకుని అందుబాటులో ఉండి కొత్త ఓటర్ల నమోదు ప్రక్రియను చేపట్టాలన్నారు. ఓటరు నమోదును పరిశీలించటానికి తాను లేదా ఈఆర్‌ఓలు ఆకస్మికంగ తనిఖీలు చేస్తామని ఆ సమయంలో బిఎల్‌ఓలు తప్పకుండ అందుబాటులో ఉండాలని, హాజరు లేకుంటే బిఎల్‌ఓలపై చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. 1జనవరి, 2023నాటికి 18సంవత్సరాల వయసు నిండిన ప్రతి యువతీ,యువకులను గుర్తించి గరుడ యాప్, ఓటరు-6ద్వారా ఓటరుగా నమోదు చేయాలని అందుకుగాను బూత్‌లేవల్ అధికారులు ఇంటింటికి తిరిగి 18ఏళ్లు నిండిన వారిని గుర్తించాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో ట్రాన్స్‌ండెన్స్‌ను గుర్తించి వారిని కూడ ఓటరు జాబితాల్లో నమోదు చేయాలన్నారు. అంగవైకల్యం ఉన్న వారిని గుర్తించి డేటా ద్వారా ఓటరు జాబితాలో చేర్చాలన్నారు. ఓటరు జాబితాలో ప్రముఖుల పేర్లు తప్పిపోకుండ చూసుకోవాలని, అలా జరిగినట్లైతే వారి పేర్లను నమోదు చేయాల్సిన బాధ్యత బూత్ లేవల్ అధికారులదని ఈ విషయంలో బిఎల్‌ఓలు జాగ్రత్తగ వ్యవరించాలన్నారు. జిల్లా వ్యాప్తంగ ఉన్న పోలింగ్ కేంద్రంలోని రేఖాంక్షలు, అక్షాంశాలుగా తప్పనసరిగ క్యాప్చర్ చేయాలని, సూపర్‌వైజర్లు పరిశీలించాని ఆదేశించారు. ప్రతి సూపర్‌వైజర్ పరిధిలో కనీసం 10శాతం పోలింగ్ కేంద్రాలను సందర్శించి దృవీకరణ పత్రాన్ని సమ ర్పించాలని ఈఆర్‌ఓలు కూడ తమ పరిధిలో ఉన్న 10పోలింగ్ కేంద్రాలను సందర్శించి అన్ని అంశాలను పరిశీలించి అర్హత గల వారందరిని ఓటరు జాబితాలో నమోదు అయింది లేనిది పరిశీలించి జిల్లా ఎన్నికల అధికారికి నివేధిక సమర్పించాలని కలెక్టర్ హరీశ్ అధికారులను ఆదేశించారు.

ప్రజల రక్షణ కోసమే పోలీసు వ్యవస్థ

కాలనీ వాసులతో మాట్లాడుతున్న డిఎస్పీ.

కార్డెన్ సెర్చ్‌లో స్వాధీనం చేసుకున్న వాహనాలు.

- సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

- తాండూరు డిఎస్పీ జి శేఖర్‌గౌడ్

- ఎన్‌టిఆర్ కాలనీలో పోలీసుల కార్డెన్ సెర్చ్

- సరైన పత్రాలు లేని 138 వాహనాలు స్వాధీనం

- 25 వాహనాలు సీజ్

తాండూరు, నవంబరు 25, ప్రభాతవార్త :

ప్రజల రక్షణ కోసమే పోలీసు వ్యవస్థ పనిచేస్తుందని తాండూరు డిఎస్పీ జి.శేఖర్‌గౌడ్ అన్నారు. శుక్రవారం తాండూరు మున్సిపల్ పరిధిలోని ఎన్‌టిఆర్ కాలనీలో పోలీసుశాఖ ఆధ్వర్యంలో కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. జిల్లా ఎస్పీ కోటిరెడ్డి అదేశాల మేరకు తాండూరు డిఎస్పీ శేఖర్‌గౌడ్ పర్యవేక్షణలో తాండూరు పట్టణ, రూరల్ సిఐలు రాజేందర్‌రెడ్డి, రాంబాబు సిబ్బందితో కలిసి ఎన్‌టిఆర్ కాలనీలో నిర్బంద తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో 138 వాహనాలు అదుపులోకి తీసుకోని వాహనాలకు సంబంధించి పత్రాలను పరిశీలించారు. సరైన దృవపత్రాలు, నెంబర్లు లేని 25 వాహనాలను సీజ్ చేశారు. కాలనీలో ముందస్తు ప్రణాళికతో తెల్లవారుజాము నుంచి ఉదయం 8గంటల వరకు కాలనీ పోలీసుల పహరాలో దిగ్బందించి సోదాలు నిర్వహించారు. ఇంట్లోని ప్రతి ఒక్కరి గుర్తింపు కార్డులను పరిశీలించి వివరాలను సేకరించారు. ఆనుమానితులపై ఆరాతీశారు. అనంతరం డిఎస్పీ శేఖర్‌గౌడ్ కాలనీవాసులనుద్దేశించి మాట్లాడుతూ.. పోలీసులు ప్రజల రక్షణ కోసం ఉన్నారని సామాన్య ప్రజల గుండెల్లో నుంచి భయాన్ని తొలగించేందకు ఈ ఆపరేషన్ నిర్వహించడం జరిగిందని తెలిపారు. మీ ప్రాంతంతలో ఎవరైనా అనుమానితులు సంచరిస్తున్నట్లు గుర్తిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు. ఆన్‌లైన్ మోసాలు, సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కాలనీలో సిసి కెమెరాలను ఏర్పాటు చేసుకుంటే ఎదైనా దొంగతనాలు జరిగినప్పుడు నేరస్తులను త్వరగా పట్టుకోవచ్చని తెలిపారు. పోలీసు శాఖ నేరాల నియంత్రణకు ప్రత్యేకంగా కృషి చేస్తుందని, ప్రజలు కూడ పోలీసులకు సహకరిస్తేనే నేరాలను పూర్తి స్థాయిలో నియంత్రించవచ్చని అన్నారు. అదేవిదంగా పోలీసుల తనిఖీల్లో సరైన పత్రాలు లేని 138 వాహనాలు స్వాదీనం చేసుకున్నట్లు తెలిపారు. 119బైక్‌లు, 11 ఆటోలు, 8కార్లు ఉన్నాయని అన్నారు. సరైన దృవపత్రాలను చూపిస్తే వాహనాలను వదిలివేస్తామని చెప్పారు. అదే విదంగా ఎలాంటి దృవపత్రాలు లేని 25 వాహనాలను సీజ్ చేయడం జరిగిందని వెల్లడించారు. అంతేకాకుండా 34 వాహనాలకు 79చలాన్‌ను, రూ. 15,800లు ఉన్నట్లు గుర్తించడం జరిగిందని తెలిపారు. ఈ ఆపరేషన్‌లో తాండూరు పట్టణ ఎస్ఐ వేణుగౌడ్, మహిపాల్‌రెడ్డి, కరణ్‌కోట్ ఎస్ఐ మధుసూధన్‌రెడ్డి, సబ్ డివిజన్ పోలీసు అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పోలీసు అధికారులు కేసులో శిక్ష పడే శాతాన్ని పెంచాలి

-జిల్లా ఎస్పీ కోటిరెడ్డి

ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి :

కోర్టులలో కన్వెన్షన్ పెంచాలని జిల్లాలోని పోలీస్ అధికారులు,కోర్ట్ విధులు నిర్వహించే పోలీస్ అధికారులు,సిబ్బంది కోర్ట్ మానిటరింగ్ అధికారులతో ఎస్పీ కోటిరెడ్డి సమావేశం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ కోటిరెడ్డి మాట్లాడుతూ....కోర్ట్ డ్యూటి చేసే అధికారులు,పోలీసు స్టేషన్ అధికారులు జిల్లా తరపు నుండి కోర్ట్ మానిటరింగ్ అధికారులు జిల్లాలో నమోదు అవుతున్న కేసులలో శిక్ష పడే శాతాన్ని పెంచాలని అందుకు పోలీస్ స్టేషన్ అధికారులు కోర్ట్ అధికారులు ఒకరితో ఒకరు అనుసంధానంగా పని చేయాలి,కోర్ట్‌కు సంబంధించిన విషయాలను ఎప్పటిప్పుడే ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని సమన్స్ వారెంట్స్‌లను కూడా ఎలాంటి నిర్లక్ష్యం లేకుండా వెంటనే పూర్తి చేయాలని కోర్ట్‌కు సంబంధించిన రికార్డులలో ఎలాంటి పెండింగ్ పెట్టవద్దు అని సూచించారు.ఏమైనా పెండింగ్ ఉన్నట్లు అయితే వెంటనే పూర్తి చేయాలని సంబంధిత అధికారులు ఎప్పటిప్పుడే రికార్డులను చెక్ చేసుకోవాలని జిల్లా ఎస్పీ తెలిపారు.విధులలో ఎవరైనా నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకోవడం జరుగుతుందని అదే విధంగా కష్టపడి పని చేసిన పోలీస్ అధికారులకు రివార్డ్స్ ఇవ్వడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు.కోర్ట్ సబంధించిన విషయాలలో ఏమైనా ఇబ్బందులు ఉన్నట్లు అయితే కోర్ట్ వర్టికల్ నోడల్ అధికారులను సంప్రదించాలని జిల్లా ఎస్పీ తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ ఎంఏ రశీద్,పరిగి డిఎస్పీ కరుణాసాగర్ రెడ్డి,వికారాబాద్ డిఎస్పీ సత్యనారాయణ,తాండూర్ డిఎస్పీ శేఖర్ గౌడ్,జిల్లాలోని ఇన్స్‌పెక్టర్స్,పోలీసులు,కోర్ట్ అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

కొడంగల్‌లో ఎమ్మెల్యే సుడిగాలి పర్యటన

-అభివృద్ధి పనుల పరిశీలన-సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించిన ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డి

అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

కొడంగల్,నవంబర్ 25ప్రభాతవార్త

కొడంగల్ మండలంలో శుక్రవారం ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి సుడిగాలి పర్యటన చేపట్టారు.మున్సిపల్ పరిధిలోని వివిధ వార్డుల్లో కొనసాగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు.అక్కడే అధికారులతో సమస్యలను అడిగి తెలుసుకున్నారు.పట్టణ శివారులోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల దగ్గర మినీ స్టేడియం సీసీ రోడ్లు నిర్మాణంపై అధికారులతో చర్చించారు.అనంతరం ప్రభుత్వ ఆసుపత్రి దగ్గర జనరేటర్,ప్రహరిగోడ,పోస్టుమార్త్రం భవన నిర్మాణ తదితర పనులను పరిశీలించారు.అనంతరం డబుల్‌బెడ్ రూం ఇళ్ళ నిర్మాణ పనులను పరిశీలించి పలు సూచనలు,సలహాలు చేశారు.అలాగే బాలాజీనగర్ కాలనీలోని ప్రభుత్వ పాఠశాల భవనం సీసీ రోడ్లు,మురుగుకాల్వల నిర్మాణ పనులను పరిశీలించి సమస్యలపై కాలనీవాసులను అడిగి తెలుసుకొని పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.అనంతరం కొడంగల్ నియోజకవర్గంలోని 68 మందికి ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మజూరైన రూ.23లక్షల72వేల సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్దిదారులకు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు అభివృద్ధి పనులను త్వరగితిన పూర్తి చేయాలని సంభందిత కాంట్రాక్టర్‌ను ఆదేశించారు.అభివృద్ధి పనుల్లో నాణ్యత లోపిస్తే సహించేది లేదన్నారు.కార్యక్రమంలో ఎంపీపీ ముద్దప్ప దేశ్‌ముఖ్,మున్సిపల్ చెర్మేన్ జగదీశ్వర్‌రెడ్డి,వైస్‌చెర్మేన్ ఉషారాజేందర్,మున్సిపల్ కౌన్సిలర్‌లు మధుసుదన్‌యాదవ్, వెంకట్‌రెడ్డి, రమేష్,పీఏసీఎస్ అధ్యక్షులు కట్కం శివకుమార్‌గుప్త,విష్ణువర్ధన్‌రెడ్డిలతో పాటు టీఆర్ఎస్ నాయకులు ముదిగండ్ల క్రిష్ణ,నవాజోద్దిన్,మాజీ సర్పంచ్ రమేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలిః ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డి

ప్రభుత్వం అధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని హస్నాబాద్,పర్సాపూర్ తదితర గ్రామాల్లో పీఏసీఎస్,ఐకేపీల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు రైతు సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని,అందులో భాగంగా దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణాలో రైతుబంధు,రైతుభీమా తదితర పథకాలను అందిస్తు ఆదుకోవడం జరుగుతుందన్నారు.అంతేగాక రైతులు పండించిన ధాన్యం విక్రయాల్లో మద్య దళారులను ఆశ్రయించి మోసపోకూడదనే సదుద్దేశ్యంతో ప్రభుత్వమే ధాన్యం కొనుగోలు చేసేందుకు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.వరి ఏ-గ్రేడ్ రకానికి రూ.2060,బీ-గ్రేడ్ రకానికి రూ.2040 చోప్పున కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు.కార్యక్రమంలో ఎంపీపీ ముద్దప్ప దేశ్‌ముఖ్,మున్సిపల్ చెర్మేన్ జగదీశ్వర్‌రెడ్డి,ఆయా గ్రామాల సర్పంచ్‌లు సయ్యద్ అంజద్,పకీరప్పలతో పాటు టీఆర్ఎస్ నాయకులు మధుసుదన్‌యాదవ్, రమేష్‌బాబు,ముదిగండ్ల క్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

పిట్టెలగూడ..పాల ఊట

-పాల ఉత్పత్తిలో నవంబర్ వన్ -గ్రామంలో ఇంటింటికి పాడిపరిశ్రమ

పిట్టెల గూడంలో పాడిపరిశ్రమను నడుపుతున్న పాడిరైతు

విక్రయానికి సిద్ధంగా ఉన్న పాల క్యాన్లు

నందొమ నవంబర్25,ప్రభాతవార్త :

శరవేగంగా అభివృద్ధి చెందుతున్న శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రానికి అతి సమీపంలో ఉన్న నందిగామ మండలంలోని పిట్టెలగూడెం గ్రామస్తులు పాడి పోషణను ఉపాధిగా మలుచుకొని పాల ఉత్పత్తిలో ప్రగతి సాధిస్తూ రైతులకు ఆదర్శంగా నిలిస్తున్నారు.గ్రామీణ ప్రాంతాలలో పాడిలేని ఇల్లు లేదనడంలో అతిశయోక్తి లేదు.ప్రస్తుతం భూముల విలువలు పెరిగిపోవడం వల్ల భీడు భూములు లేకుండా పోయాయి.దీంతో పశువుల పెంపకం భారంగా మారింది.ఉన్న కొద్ది పాటి ఎకరం,రెండు ఎకరాల్లో జేసిబిలు,ట్రాక్టరు తదితర యంత్రాలు అందుబాటులోకి రావడంతో భూమి సాగు చేసుకుంటున్నారు.భీడు భూములు లేక పశుపోషణ అంతంత మాత్రంగానే ఉన్నదని చెప్పాలి

ఇతర రాష్ట్రాల నుండి కొనుగొలు

మంచి పాలిచ్చే ఆవులను మహారాష్ట్ర ,తమిళనాడు,పుంగనూరు ,గుజరాత్ తదితర రాష్ట్రాల నుండి రైతులు కొనుగొలు చేసి డిసిఎం ద్వారా తెచ్చుకుంటున్నారు.పాలు అధికంగా ఇచ్చే జేర్సీ,పుంగనూరు జాతీ ఆవులు,ముర్ర జాతి గేదేలను పెంచడానికి ఆసక్తి చూపుతున్నారు. వ్యవసాయానికి అనుగుణంగా పాడి పశువులను పెంచడానికి రైతన్నలు ఇష్టప డుతున్నారు.

పాల ఉత్పత్తిలో నంబర్‌వన్...

ప్రస్తుతం పాల ఉత్పత్తిలో పిట్టెలగూడ గ్రామం నంబర్ వన్ స్థానంలో ఉంది.సుమారు 150 పై చిలుకు ఇండ్లుండి నాలుగు వందలపైగా జనాభా ఉన్న ఈ ఊర్లో పాడి పోషణ లేని ఇల్లంటు ఉండదు.సుమారు 160 కుటుంబాలు రోజుకు 3వేల లీటర్లపైనే పాలను ఉత్పత్తి చేస్తున్నారు. విజయడైరీ,జేర్సీ,అముల్ తదితర ప్రైవేటు డీయిరీలకు పాలను విక్రయిస్తున్నారు.వ్యవసాయానికి అణుగుణంగా పశుపోషణ చేయడం చాల లాభదాయకంగా ఉందని పాడి రైతులు చెబుతున్నారు.ప్రజల ఆకలి తీర్చే పరోక్ష దైవాలు రైతులని భావించిన షాద్‌నగర్ ఎమ్మెల్యే వై.అంజయ్య యాదవ్ పాల ధరను పెంచడంలో కృషి చేశారని వార్డు సభ్యుడు,పాడి రైతు జి.చెన్నయ్య,పాడి రైతులు కృతజ్ఞాతలు తెలుపుతున్నారు.

ప్రభుత్వం పాడిరైతులను ప్రోత్సహించాలి

పాడిపరిశ్రమ ద్వారా ఉపాధి పొందుతూ జీవనం గడుపుతున్న పాడిరైతులను ప్రభుత్వం ప్రోత్సాహించాలని వార్డు సభ్యుడు చెన్నయ్య,ఈ ప్రాంతం పాడిరైతులు మొరపెట్టుకుంటున్నారు.గ్రామంలో పశువైద్యశాల, డాక్టరు,కంపౌడర్ అందుబాటులో లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారని వాపోయారు.పశువైద్యశాలను నిర్మాణం చేయడానికి ముందుకు వస్తే తాము ప్రత్యేక భవనాన్ని ఇవ్వడానికి సహకరిస్తామన్నారు.పశుధాన కేంద్రం ఏర్పాటు చేయడంతో పాటు,ఆర్టిసీ బస్ సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని,ప్రజాప్రతినిధులను,అధికారులను,కొరుతున్నారు.

చందన్‌వెల్లి భూనిర్వాసితులకు న్యాయం చేయాలి

షాబాద్, నవంబర్ 25, ప్రభాతవార్త :

చందన్‌వెల్లిలో సర్వే నెం.190లో అవకతవకలు జరిగాయని, భూనిర్వాసితులకు న్యాయం చేయాలని ఢిల్లీలోని జాతీయ ఎస్సీ కమిషన్ వైస్ చైర్మెన్ అరుణ్ శుక్రవారం రైతులు కలిసి వినతి పత్రం అందజేశారు. సానుకూలంగా స్పందించి విచారణ జరిపి రైతులకు న్యాయం చేస్తామన్నారు. ఈకార్యక్రమంలో ఎస్సీ కమీషన్ మాజీ మెంబర్ రాములు, భూనిర్వాసితుల సంఘం నాయకులు అప్పలి అంతయ్య, శోభ, వేమారెడ్డి, నర్సింలు, నీరటి ఆంజనేయులు తదితరులు ఉన్నారు.

జాతీయ ఎస్సీ కమిషన్ వైస్ చైర్మెన్ అరుణ్‌కు వినతి పత్రం అందజేస్తున్న చందన్‌వెల్లి భూబాధితులు

పోడుభూముల కోసం దరఖాస్తు చేసుకున్న వారికి పట్టాలు ఇవ్వాలని తీర్మానం

పూడూరు మండలం తిర్మలాపూర్ గామసభలో పాల్గొన్న సర్పంచ్ కమ్లీబాయి పెంటయ్య,డిప్యూటి తహసీల్దారు మోహన్,తదితరులు

పూడూరు, నవంబర్ 25, ప్రభాతవార్త :

పోడుభూముల కోసం దరఖాస్తు చేసుకున్న ప్రతిఒక్కరికి పట్టా సర్టిఫికెట్లు తప్పకుండా ఇవ్వాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం పూడూరు మండలం తిర్మలాపూర్ గ్రామ పంచాయతీలో గ్రామసభ తీర్మానం చేసింది. పోడుభూముల పరిష్కారంకోసం డిప్యూటీ తహసీల్దారు మోహన్ సమక్షంలో గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామ సర్పంచ్ కమ్లీబాయి పెంటయ్య అద్యక్షతన నిర్వహించిన గ్రామసభలో పోడుభూముల పట్టాలకోసం దరఖాస్తు చేసుకున్న 174 మంది రైతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పూడూరు మండలంలోనే మారుమూల గిరిజన గ్రామ పంచాయతీగా పేరున్న తిర్మలాపూర్,దాని అనుబంధ గ్రామం రాకంచెర్ల లో తమ పూర్వీకులనుండి భూములను సాగు చేసుకుంటున్న తమకు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వం అర్హులైన రైతుల కు పట్టాలు ఇవ్వకుంటే రైతుల సమక్షంలో ఉధ్యమం చేసేందుకుకూడా వెనుకాడమని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పెంట య్య,పంచాయతీ కార్యదర్శి గోవింద్,వార్డు సభ్యులు రైతులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

నేడు రైతులకు డ్రోన్‌తో మందుల పిచికారీపై క్షేత్ర ప్రదర్శన

తాండూరు, నవంబరు 25, ప్రభాతవార్త :

కంది పంటకు డ్రోన్‌తో మందుల పిచికారిపై నేడు రైతులకు క్షేత్ర ప్రదర్శన నిర్వహించనున్నట్లు తాండూరు వ్యవసాయ పరిశోధన క్షేత్రం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ సుధారాణి తెలిపారు. పురుగులమందును డ్రోన్‌తో పిచికారీ ఎలా చేయాలో రైతులకు క్లుప్తంగా వివరించడానికి తాండూరులోని వ్యవసాయ పరిశోధన క్షేత్రంలో క్షే

ఫార్మసీ విద్యార్థులకు శిక్షణ తరగతులు ప్రారంభం

ఫార్మసీ మొదటి సంవత్సరం తరగతులను జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభిస్తున్న కాలేజీ చైర్మన్ రవీందర్‌రెడ్డి

కీసర,నవంబరు25,ప్రభాతవార్తః
చీర్యాలలోని గీతాంజలి కాలేజీ ఫార్మసీ మొదటి సంవత్సరం బీ ఫార్మసీ, ఎమ్ ఫార్మసీ,ఫార్మా బీ ప్రోగ్రామ్స్‌లో చేరిన విద్యార్థులకు శుక్రవారం ప్రారంభ తరగతుల కార్యక్రమాన్ని కాలేజీ చైర్మన్ రవీందర్‌రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ కాలేజీలో విద్యా ప్రమాణాలు పాటించడంలో ఎలాంటి రాజీ పడమన్నారు.ఫార్మసీ విభాగంలో ఉన్న అపారమైన అవకాశాల గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో కాకతీయ యూనివర్సిటీ ఫార్మసీ విభాగం విశ్రాంత ప్రొఫెసర్ కిషన్,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

శివరాజు గురుస్వామికి సన్మానం

అయ్యప్పస్వామిని సన్మానిస్తున్న ఆత్మలింగం, నాయకులు

శంకర్‌పల్లి, నవంబర్ 25, ప్రభాతవార్త :
శబరిమలకు పాదయాత్ర అయ్యప్ప స్వామి దర్శించుకుని తిరిగి రాజన్నగుట్ట అయ్యప్ప సన్నిదనంకు చేరుకున్న శివరాజు గురుస్వామిని శంకర్‌పల్లి మాజీ సర్పంచ్ సాత ఆత్మలింగం,వైస్ చైర్మెన్ వెంకట్‌రాంరెడ్డి సన్మానించారు. అనంతరం అయ్యప్ప స్వామి సన్నిదానం స్వాములకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో స్వాములు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

పాలమూరు యునివర్శిటీ టాపర్‌గా కొడంగల్ వాసి

-గవర్నర్ చేతుల మీదుగా గోల్డ్ మెడల్ అందుకున్న అబ్దుల్ సిరాజ్

గవర్నర్ చేతులమీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకుంటున్న సిరాజ్

కొడంగల్,నవంబర్ 25ప్రభాతవార్త
పాటమూరు యునివర్శిటి టాపర్‌గా కొడంగల్ పట్టణానికి చెందిన అబ్దుల్ సిరాజ్ గోల్డ్ మెడల్ సాధించాడు.గురువారం మహబుబ్‌నగర్ జిల్లా కేం ద్రంలో నిర్వహించిన పాలమూరు యునివర్శిటీ స్నాతకోత్సవ వేడుకల్లో రాష్ట్ర గవర్నర్ తమిళసై సౌందర్యరాజన్ చేతులమీదుగా కొడంగల్ వాసి అబ్దుల్ సిరాజ్ గోల్డ్ మెడల్‌తో పాటు ప్రశంసా పత్రాన్ని అందుకున్నాడు.కాగా 2021 విద్యా సంవత్సరానికి గాను బీఏలో 98.3% మార్కులు సాధించి మొదటి ర్యాంక్‌ను సిరాజ్ కైవసం చేసుకున్నాడు.ఇందుకుగాను గవర్నర్ చేతుల మీదుగా గోల్డ్ మెడల్‌ను అందుకున్నాడు.ఈ సందర్భంగా విద్యార్థి సిరాజ్‌ను పట్టణవాసులు అభినందించారు.

తప్పుడు ఆరోపణలతో

సొసైటీ ప్రతిష్టకు నష్టం

-ధర్మారెడ్డి బెదిరింపులు మానుకోవాలి: చైర్మన్

ఘట్‌కేసర్, నవంబర్ 25, ప్రభాతవార్త:
ఘట్‌కేసర్ సొసైటీ డైరక్టర్ ధర్మారెడ్డి తప్పుడు ఫిర్యాదులు చేస్తూ బెదిరింపులకు పాల్పడుతున్నారని సహకార సంఘం చైర్మన్ సింగిరెడ్డి రాంరెడ్డి ఆరోపించారు. ఎండీ కరుణాకర్‌ను తనకు అవసరం లేని సమాచారం ఇవ్వాలంటూ పదేపదే వచ్చి ఇబ్బందులకు గురిచేస్తున్నాడని పేర్కొన్నారు. సొసైటీ విధుల్లో ఉన్న ఎండీ, సిబ్బంది పనులు చేసుకోకుండా పలుసార్లు ఆటంకం కల్గిస్తూ ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నాడని ఆరోపించారు. సొసైటీలో రూ. 15 లక్షల ఋణం తీసుకొని బకాయి వాయిదా చెల్లించాలని కోరగా నిరాకరించారని ఎండీ నోటీసు జారీ చేయగా కక్ష్యగట్టి తప్పుడు ఫిర్యాదులు చేస్తూ సొసైటీ ప్రతిష్టను దెబ్బతీస్తున్నారని ఆయన ఆరోపించారు. మెజారిటీ సభ్యులు ఆమోదంతోనే సొసైటీకి ప్రహరిగోడ నిర్మిస్తున్నారని దీనిపై రాద్ధాంతం చేస్తూ యూబిఐ అధికారులకు ఫిర్యాదు చేశారని, ఎంసీ సమావేశంలో చర్చించాల్సిన విషయాలను మీడియాకు తెలియజేస్తూ సొసైటీ ప్రతిష్టను దిగజారుస్తూ అనుచితంగా వ్యాఖ్యలు చేస్తున్నారని పేర్కొన్నారు. సర్వసభ్య సమావేశంలో బాధ్యతారహితంగా ధర్మారెడ్డి మాట్లాడి సొసైటీ పాలకవర్గాన్ని ఇబ్బందులకు గురి చేసి పరువు తీసేవిధంగా ప్రవర్తించాడని ఇలాంటి పనులు మానుకోవాలని చైర్మన్ హితవు పలికారు. రైతుల కోసం పని చేస్తున్నానిచెబుతూ రైతుల బ్యాంకుకు నష్టం కల్గిచేలా డైరక్టర్ ధర్మారెడ్డి రెచ్చిపోయి మీడియాతో వ్యాఖ్యలు చేయడం సమంజసంగా లేదన్నారు.

ఘనంగా అయ్యప్పస్వామి దివ్యపడిపూజ

ఘట్‌కేసర్, నవంబర్ 25, ప్రభాతవార్త:
ఘట్‌కేసర్‌లో శుక్రవారం శ్రీఅయ్యప్పస్వామి దివ్య పడిపూజ మహోత్సవం ఘనంగా జరిగింది. అంబేద్కర్‌నగర్ పోచమ్మదేవాలయం రోడ్డులో నిర్వహించిన పూజతో పరసరప్రాంతమంతా అయ్యప్ప శరణుఘోషతో మారుమోగిపోయింది. మున్సిపల్ 11 వార్డు కౌన్సిలర్ కడుపొల్ల మల్లేశ్ తనయుడు నరేశ్‌స్వామి ఆధ్వర్యంలో అయ్యప్పదివ్య పడిపూజ జరిపారు. ధర్మశాస్తసేవాసమితి గురుస్వామి బర్ల అంజనేయులు చేతుల మీదుగా అర్చకుల మంత్రోచ్చారణాలతో పదునెట్టాంబడి పూజ వైభవంగా నిర్వహించారు. ఘట్‌కేసర్ మండలంలోని పలు సన్నిధానాల నుంచి స్వాములు పెద్దసంఖ్యలో వచ్చి పూజలో పాల్గొన్నారు. పెద్దపులి ఈశ్వర్ భజన బృందంతో అయ్యప్పనామ సంకీర్తన నిర్వహించారు. అయ్యప్పస్వామికి పంచామృత అభిషేకం, పూలు, పండ్లతో 18 మెట్లను అలంకరించి కర్పూర హరతులను వెలిగించారు. పూజ అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాల వితరణ చేసి పెద్ద ఎత్తున అన్న ప్రసాదాన్ని అందించారు. పలువురు ప్రజాప్రతినిధులు, కౌన్సిలర్లు, గురుస్వాములు, అయ్యప్పదీక్షాదారులు, నాయకులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



ఘట్‌కేసర్‌లో అయ్యప్పపూజ నిర్వహిస్తున్న దృశ్యం

వైద్య అధికారులు, వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటించాలి

-మేడ్చల్ జిల్లా డిఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ పుట్ల శ్రీనివాస్

మేడ్చల్ జిల్లా ప్రతినిధి నవంబరు 25, ప్రభాతవార్త
జిల్లాలోని బస్తీ దావాఖానలో పనిచేస్తున్న వైద్యాధికారులు, వైద్యులు, సిబ్బంది సమయ పాలన పాటించాలని మేడ్చల్ జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్ స్పష్టం చేశారు. శుక్రవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లోని డిఎంఅండ్‌హెచ్‌ఓ కార్యాలయంలో ఏరియా ఆసుపత్రుల, సామాజిక ఆరోగ్యకేంద్రాల, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల, అర్బన్ ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల్లో పనిచేస్తున్న డెంటల్ వైద్యుల, వైద్యాధికారులతో డిఎఅండ్‌హెచ్‌ఓ సమీక్షా సమావేశం జరిగింది. ఈ సమీక్షా సమావేశంలో పలు అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగ డిఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ పుట్ల శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి టి.హరీశ్‌రావు సూచనల మేరకు పిహెచ్‌సిలో, యుపిహెచ్‌సిలో అనవసరమైన సిజేరియన్ ప్రసవాలకు దూరంగ ఉండి సాధారణ ప్రసవాలు పెరిగేందుకు కృషి చేయాలని వైద్యులకు, సిబ్బందికి సూచించారు. డిసెంబరు 1వ తేదీన ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని అన్ని ఆరోగ్య కేంద్రాలలో అవగాహన ర్యాలీలు నిర్వహించాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో పారిశుద్ధ్యం పాటించాలన్నారు. తెలంగాణ డయాగ్నోస్టిక్స్ శాంపిల్స్‌ను పంపే సమయంలో అందరు మెడికల్ ఆఫీసర్లు, ల్యాబ్ టెక్నిషియన్స్ సరైన విధానాన్ని నిర్వహించాలన్నారు. 1వ ప్రసవం చేసినందుకు జిల్లా అధికారి ప్రాథమిక ఆరోగ్యకేంద్రం కుశాయిగూడ వైద్యాధికారి డాక్టర్ పద్మావతి, సిబ్బందిని ఆయన

మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లోని డిఎంఅండ్‌హెచ్‌ఓ కార్యాలయంలో జిల్లాలో వివిధ ఆరోగ్యకేంద్రాల్లో పనిచేస్తున్న వైద్యుల,వైద్యాధికారుల సమావేశంలో మాట్లాడుతున్న డిఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ పుట్ల శ్రీనివాస్,పాల్గొన్న తదితరులు

అభినందించారు. జిల్లాలో టెలికాన్ఫరెన్స్ విభాగంలో రాష్ట్రంలోనే మేడ్చల్ జిల్లా 2వ స్థానంకు చేరుకుందన్నారు. సమిష్టిగా కృషి చేసిన ప్రోగ్రామ్ ఆఫీసర్లు, మెడికల్ ఆఫీసర్లు, సిబ్బందిని డిఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ పుట్ల శ్రీనివాస్ అభినందించారు. అందరు ఉత్సాహంతో పనిచేసి మేడ్చల్ జిల్లాను అన్ని పారామీటర్స్‌లో తెలంగాణ రాష్ట్రంలో 1వ స్థానంకు చేర్చాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్‌ఓలు డాక్టర్ నారాయణరావు, డాక్టర్ ఆనంద్, మరి కొందరు పలువురు జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

మహిళలపై జరుగుతున్న వేధింపులను, భౌతికదాడులను వెంటనే అరికట్టాలి

-శామీర్‌పేట పిఎస్‌లో ఫిర్యాదు చేసిన ఎన్ఎఫ్ఐడబ్ల్యు జిల్లా కార్యదర్శి జె.లక్ష్మి

శామీర్‌పేట, నవంబరు 25, ప్రభాతవార్త
బొమ్మరాసిపేట్ గ్రామ పరిధిలో ఉన్న అచ్చుత్ అకాడమీ,లియోమెరిడియన్ క్లబ్‌లో పనిచేస్తున్న మహిళలపై, మహిళా ఉద్యోగులపై వేధింపులు. భౌతికదాడులు జరుగుతున్నట్లు వాటిని అరికట్టటానికి తగు చట్టరీత్య చర్యలు తీసుకోవాలని భారత జాతీయ మహిళా సమాఖ్య (ఎన్ఎఫ్ఐడబ్ల్యు) మేడ్చల్ జిల్లా కార్యదర్శి జె.లక్ష్మి శామీర్‌పేట పోలీసులకు ఫిర్యాదు చేశారు. శుక్రవారం శామీర్‌పేట మండలంలోని బొమ్మరాసిపేట్ గ్రామ పరిధిలో ఉన్న అచ్చుత్ అకాడమీ, లియోమెరిడియన్ క్లబ్‌లో పనిచేస్తున్న మహిళల ఇబ్బందులను మహిళా నాయకులు అడిగి తెలుసుకున్నారు. అచ్యుత్ అకాడమీలో పనిచేస్తున్న పలువురు మహిళలపై, మహిళా ఉద్యోగులపై దామోదర్‌రెడ్డి అనే వ్యక్తి, అతని అనుచరులు అసభ్య పదజాలంతో దూషించటం, వారిపై చెయ్యిలు వేసి నెట్టివేయటం అత్యంత దుర్మార్గమని అన్నారు. మహిళల పట్ల అసభ్యకరంగ ప్రవర్తించిన వ్యక్తిపై, అతని అనుచరులపై తగు చట్టరీత్య చర్యలు తీసుకోవాలని మహిళా నాయకులు, దానిలో పనిచేస్తున్న మహిళలు డిమాండ్ చేశారు. మహిళలకు న్యాయం

శామీర్‌పేట పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐకి ఫిర్యాదు చేసిన ఎన్ఎఫ్ఐడబ్ల్యు జిల్లా కార్యదర్శి జె.లక్ష్మి, పలువురు మహిళలు

జరిగే వరకు పోరాడుతామని జిల్లా కార్యదర్శి జె.లక్ష్మి స్పష్టం చేశారు. ఈ విషయంపై శామీర్‌పేట పోలీస్ ఎస్ఐ రఘును కలిసి వారు ఫిర్యాదు చేశారు. శామీర్‌పేట పోలీస్‌స్టేషన్‌కు జిల్లా కార్యదర్శితో పాటు జిల్లా ఉపాధ్యక్షురాలు ఎం.రాజేశ్వరి, కోశాధికారి శ్యామల, లత బాధిత మహిళలు పాల్గొన్నారు.

పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

సిఐటియు నాయకులు గోపాలస్వామి

మిరుదొడ్డి, నవంబర్ 25, ప్రభాతవార్త: మండల పరిధిలోని వివిధ గ్రామ పంచాయతీలలో పనిచేస్తున్న కార్మికులకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం బీమా సౌకర్యం కల్పించాల్సి ఉన్న అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని సీఐటీయూ జిల్లా కార్యదర్శి గోపాలస్వామి అన్నారు. గ్రామ పంచాయతీ కార్మికులకు పెండింగ్ వేతనాలతో పాటు బీమా సౌకర్యం, గుర్తింపుకార్డులు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం మండల పరిధిలోని వివిధ గ్రామ పంచాయతీలలో పని చేస్తున్న కార్మికులు మండల పరిషత్ కార్యాలయం ఎదుట ఆందోళన నిర్వహించి పలు డిమాండ్లతోకూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులకు గుర్తింపుకార్డులు ఇచ్చి యూనిఫామ్, సబ్బులు, నూనెలు, చెప్పులు, పారలు, పనిముట్లు ఇవ్వకుండా ఇబ్బందులు పెడుతున్నారని తెలిపారు. వారంలో ఒకరోజు కూడా సెలవు ఇవ్వకుండా కార్మికుల శ్రమను దోపిడిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులను వేధింపులకు గురిచేయడం మానుకోవాలన్నారు. మల్టి పర్పస్ విధానాన్ని రద్దుచేయాలన్నారు. కార్మికుల సమస్యలు పరిష్కరించకుంటే అందోళనలు చేస్తామన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు, కార్మికులు మద్దెల అంజయ్య, సత్తయ్య సురేందర్, వెంకట్‌రెడ్డి, పర్శయ్య తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ చైర్మన్, కార్పొరేటర్లకు రూ. 5 వేలతోపాటు హెల్త్‌కార్డులు అందించాలని తీర్మానం

సిద్దిపేట రూరల్, నవంబర్ 25, ప్రభాతవార్త : రాష్ట్ర మున్సిపల్ కౌన్సిల్ ఫోరం రాష్ట్ర చైర్మన్ బుక్యా రామునాయక్ శుక్రవారం సిద్దిపేటకు విచ్చేసి మున్సిపల్ చైర్మన్ కడవెర్గు మంజులరాజనర్సుతో పాట పాలక వర్గాన్ని కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మున్సిపాలిటీ కౌన్సిల్ ఏజెండాలో చైర్మన్, కార్పొరేటర్, కౌన్సిలర్లకు పింఛన్ రూ. 5 వేలతో పాటు హెల్త్ కార్డులు అందించాలని కోరుతూ మున్సిపాలిటీ సమావేశాలల్లో ఏకగ్రీవంగా తీర్మానం చేసి ప్రభుత్వానికి అందించేలా చూద్దామన్నారు.అనంతరం మున్సిపల్ కౌన్సిల్ ఫోరం ఆధ్వర్యంలో రూపొందించిన కరపత్రాలను పాలకమండలి సభ్యులకు అందించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కనకరాజు, కౌన్సిలర్లు ధర్మవరం బ్రహ్మం, నాగరాజురెడ్డి, కెమ్మసారం ప్రవీణ్, నాయిని చంద్రం, తిరుమలరెడ్డి పాల్గొన్నారు.

జీవనశైలి మార్పులతో క్యాన్సర్ నివారణ

శామీర్‌పేట నవంబర్25,ప్రభాతవార్త : పొగత్రాగడం ఊపిరితిత్తుల క్యాన్సర్‌కి ప్రధాన కారణంగా ఉండిపోతోంది.ముఖ్యంగా మగవారిలో ప్రభుత్వం ద్వారా చాలా అవగాహన ప్రచారాలు చేపట్టబడినప్పటికి కేసులు పెరిగిపోతునే ఉన్నాయి. గడచిన రెండు సంవత్సరాలలో 1మిలియన్ కన్నా ఎక్కువ కేసులను నమోదు చేసింది.ఈ రేట్ 2025 కల్లా 7డింతలు పెరుగుతుందని అనుకుంటున్నారు.విశ్వేష్వరన్ కన్సల్టెంట్ యశోదా హాస్పిటల్ హైదరాబాద్ ప్రకారం ఊపిరితిత్తుల క్యాన్సర్ అన్ని వయస్సుల మరియు లింగాల వారిని ప్రాభావితం చేసినా కూడా పాసివ్ స్మోకింగ్ ,రేడియేషన్ థెరపీ,రాడాన్ లాంటి రేడియోయాక్టివ్ వాయువులకు సోకినప్పుడు,కెడియమ్ లాంటి భారీ లోహాలతో ప్రతిచర్య ఉన్నప్పుడు కుటుంబ చరిత్రలో క్యాన్సర్ ఉండడం బ్యంటి ఇతర ఫాక్టర్స్ వల్ల కూడా రావచ్చు.ఈ వ్యాధి చికిత్సలో సాధారణంగా కీమోథెరిపీ,శస్త్రచికిత్స,రేడియేషన్ థెరపీ కలిపి ఉంటాయి.ప్రతి రోగికి సంరక్షణ ప్రణాళిక వేరుగాను పరిస్థితులపై ఆధారపడి ఉంటుంది.ఊపిరితిత్తుల క్యాన్సర్ జీవనశైలిలో కొన్ని మార్పులు చేయడం ద్వారా ఎక్కువగా నివారించచ్చుని వెల్లడించింది.

క్రికెట్ క్రీడాకారుడికి ఆర్థిక సహాయం

మెదక్, నవంబర్ 25, ప్రభాతవార్త: చిన్నశంకరంపేట మండలం రుద్రారం గ్రామానికి చెందిన క్రికెట్ ఆటగాడు శ్రీకాంత్ ఇటీవల బెంగళూరులో నిర్వహించిన టీ20లో పాల్గొని హైదరాబాద్ జట్టుకు ఆడాడు. ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్న శ్రీకాంత్‌కు ద్వారాక ట్రస్ట్ చైర్మన్ మ్యాదం బాలక్రిష్ణ ఆర్థిక సహాయం పంపగా చందంపేట ఎంపీటీసీ శివకుమార్ శుక్ర వారం అతడికి అందించారు. భవిష్యత్తులో అన్నివిధాలా ఆదుకుంటానని మ్యాదం బాలక్రిష్ణ మాటిచ్చినట్లు ఆయన తెలిపారు.

నేడు మండలానికి ఎమ్మెల్యే మదన్‌రెడ్డి రాక

వెల్దుర్తి, నవంబర్25 ప్రభాతవార్త: మండలంలో వివిధ అభివృద్ధి పనులను ప్రారంభించడానికి ఈ నెల 26న శనివారం నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి రానున్నారని ఎంపీపీ స్వరూపనరేందర్‌రెడ్డి, జెడ్పీటీసీ రమేష్ గౌడ్, టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు భూపాల్‌రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం ఉదయం 10 గంటలకు శంశరెడ్డిపల్లిలో వైకుంఠధామం ప్రారంభించనున్నారని, అనంతరం చర్లపల్లి, ఆరెగూడెం, దామరాంచ, ధర్మారం, అందుగులపల్లి, మహమ్మద్‌నగర్ తండా, మానె పల్ల గ్రామాలలో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభో త్సవాలు చేయనున్నారని తెలిపారు. అలాగే వివిధ గ్రామాల్లో కళ్యాణలక్ష్మీ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. అందరూ హాజరై ఈ కార్యక్రమాలను విజయవంతం చేయాలని వారు కోరారు.

బస్సు సర్వీస్ కల్పించినందుకు డిఎంకు కృతజ్ఞతలు

కొల్చారం, నవంబర్ 25 ప్రభాతవార్త: మెదక్ నుంచి రాత్రిపూట బస్సు సర్వీస్ కల్పించినందుకు డిపో మేనేజర్‌కు కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు రంగంపేట గ్రామ సర్పంచి బండి సుజాతరమేష్ అన్నారు. రంగంపేటలో ఈ నెల 16వ తేదీన పంచాయతీ కార్యాలయం వద్ద మెదక్ ఆర్టీసీ ఆధ్వ ర్యంలో 'ప్రజల వద్దకు ఆర్టీసీ' నిర్వహించారు.కార్యక్రమంలో బండి సుజాత రమేష్ డిపో మేనేజర్‌ను ప్రయాణికుల సౌకర్యార్థం రాత్రి 9 గంటలకు మెదక్‌నుండి వయా పోతంశెట్టిపల్లి, చిన్నఘనపూర్,వరిగుంతం, సంగాయిపేట, రంగంపేట, దుంపలకుంటల మీదుగా సంగారెడ్డి వరకు బస్ సర్వీస్ నడపాలని కోరగా, దీనిపై స్పందించిన మెదక్ డిపో మేనేజర్ రవిచందన్ రెండు రోజుల నుంచి రంగంపేట స్టేజ్‌వద్ద నుండి పటాన్‌చెరుకు నడు స్తుంది. ఈసందర్భంగా గురువారం రాత్రి ప్రయాణికుల సౌకర్యార్థం బస్సు సర్వీస్ సౌకర్యం కల్పించినందుకు రంగంపేట బస్‌స్టాండ్ వద్ద రంగంపేట గ్రామస్తులందరూ బస్సు డ్రైవర్, కండక్టర్‌లకు స్వీట్లు తినిపించి టపాకా యాలు కాల్చి సంబరాలు నిర్వహించి డిపో మేనేజర్‌కు ప్రత్యే కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచి బండి సుజాతరమేష్, గోకని రాజాగౌడ్, కొమ్ముల రవీందర్‌గౌడ్, చిట్కుల సురేష్, మచ్చ శ్రీనివాస్, గాండ్ల కృష్ణ, సంగమేశ్వర్, విష్ణువర్ధన్‌రెడి, కండక్టర్, అల్లి నాగరాజు, బొజ్జ వీరేశం, రంగయ్య పాల్గొన్నారు.

మొక్కల ఎదుగుదల,నియంత్రణకు ఎరువులు అందించనుంది

నాగారం నవంబర్25,ప్రభాతవార్త : ధర్మజ్ క్రాప్ గార్డ్ లిమిటెడ్‌ని ఒక వ్యవసాయ రసాయనికి సంస్థగా 2015లో స్థాపించారు.బి2సి,బి2బి కస్టమర్‌లకి క్రిమిసంహరకాలు,శిలీంద్రనాశినులు,కలపునాశినులు,మొక్కల ఎదుగుదల నియంత్రణలు,సూక్ష్మ ఎరువులు,యాంటీబయోటిక్స్ వంటి అనేక రకాల వ్యవసాయ రసాయనికి సూత్రీకరణలని తయారు చేయడం,పంపిణీ చేయడం,మార్కెటింగ్ చేసే వ్యాపారంలో కంపెనీ నిమగ్నమై ఉంది.ఉత్సాదకతని, లాభదాయకతని పెంచడానికి రైతుకు సహాయపడటానికి కంపెనీ పంట సంరక్షణ పరిష్కారాలని కూడా అందిస్తుంది.ధర్మజ్ క్రాప్ గార్డ్ లిమిటెడ్ లాటిన్ అమెరికా,ఈస్ట్ ఆఫ్రికా దేశాలు,మిడిల్ ఈస్ట్ ,దూర ఈస్ట్ ఆసియాలోని 25 కంటే ఎక్కువ దేశాలకు ఉత్పత్తులని ఎగుమతి చేస్తుంది.

రైతు సంక్షేమమే ప్రభుత్వం ధ్యేయం

గంగాపూర్ సొసైటీ చైర్మన్ ములకల కనకరాజు

చిన్నకోడూరు, నవంబర్, 25, ప్రభాతవార్త: రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని గంగాపూర్ సొసైటీ చైర్మన్ ములకల కనకరాజు అన్నారు. మండల పరిధిలోని రామునిపట్ల గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని డీసీఓ చంద్రమోహన్‌రెడ్డితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం అమ్ముకుని ప్రభుత్వం అందిస్తున్న మద్దతు ధరను పొందాలన్నారు. రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ధాన్యాన్ని అరబెట్టి తీసుకరావాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ జేరిపోతుల శ్రీనివాస్, గంగాపూర్ సొసైటి సీఈఓ శ్రీకాంత్, సిబ్బంది మల్లేశం, టిఆర్ఎస్ నాయకులు పంతం వెంకట్రాజమ్ తదితరులు పాల్గొన్నారు.

న్యాయవాదుల పోరుకు అండగా నిలుస్తాం

మాజీ ఎమ్మెల్యే అల్లిరెడ్డి ప్రవీణ్‌రెడ్డి

హుస్నాబాద్, నవంబరు 25, ప్రభాతవార్త :
హుస్నాబాద్ ప్రాంతంలో సబ్‌కోర్టు ఏర్పాటయ్యే వరకు న్యాయవాదులకు అండగా ఉంటానని మాజీ ఎమ్మెల్యే అల్లిరెడ్డి ప్రవీణ్‌రెడ్డి హామీ ఇచ్చారు. బార్ అసోషియేసన్ అధ్యక్షుడు సాయిని మల్లేశం ఆధ్వర్యంలో కొనసాగుతున్న రిలేదీక్షలకు న్యాయవాది చిత్తారి రవీందర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు శుక్రవారం హాజరై వారి సంఘీ భావాన్ని ప్రకటించారు. ఈ నేపథ్యంలో శుక్రవారం రిలే నిరాహారదీక్ష శిబిరాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా అల్లిరెడ్డి ప్రవీణ్‌రెడ్డి మాట్లాడుతూ పలు కేసుల్లో అపవాదుకు గురై తమ నిర్దోషిత్వాన్ని నిరూపించుకునేందుకు న్యాయస్థాననికి వస్తూ పోతూ ఉండే కక్షిదారులు హుస్నాబాద్‌లో సబ్‌కోర్టు ఏర్పాటుచేయని కారణంగా ఎన్నో వ్యయప్రయాసల కోర్చి దూరప్రాంతాలకు వెళ్లడం బాధాకరమన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు కేడం లింగమూర్తి, సింగిల్‌విండో అధ్యక్షుడు బొలిశెట్టి శివయ్య,

న్యాయవాదుల రిలే నిరాహారదీక్ష శిబిరంలో మాట్లాడుతున్న అల్లిరెడ్డి ప్రవీణ్‌రెడ్డి

మున్సిపల్ ఫోరం సభ్యురాలు చిత్తారి పద్మ రవీందర్, రామవరం గ్రామసర్పంచ్ బుర్ర ప్రభాకర్ గౌడ్, కాంగ్రెస్ అక్కన్నపేట మండల అధ్యక్షులు జంగపల్లి అయిలయ్య, ఎస్‌టిసెల్ అధ్యక్షులు భీక్యా నాయక్, మీర్జాపూర్ గ్రామ ఉపసర్పంచ్ లావుడ్యా జవహర్‌నాయక్, నాయకులు వెన్న రాజు, న్యాయవాదులు బాకం సంపత్, సబ్బని శ్రీదేవి, పలువురు మహిళా న్యాయవాదులు పాల్గొన్నారు.

నాతప్పులను నిరూపిస్తే రాజీనామా చేస్తా: ధర్మారెడ్డి

-నల్ల బ్యాడ్జీతో డైరక్టర్ మౌన నిరసన

-అక్రమాలపై ఫిర్యాదు చేస్తే చర్యలు శూన్యం

ఘట్‌కేసర్, నవంబర్ 25, ప్రభాతవార్త:
సొసైటీలో తప్పుడు దస్తావేజులతో ఋణం తీసుకున్నట్లు అధికారులు నిరూపిస్తే తన పదవికి రాజీనామా చేస్తానని ఘట్‌కేసర్ రైతు సేవా సహకార సంఘం డైరక్టర్ చందుపట్ల ధర్మారెడ్డి స్పష్టం చేశారు. శుక్రవారం జరిగిన సొసైటీ సమావేశంలో ఆయన నల్లబ్యాడ్జీ ధరించడంతో పాటు మూతికి నల్లబట్ట కట్టుకొని పాల్గొని మౌన దీక్ష నిర్వహించారు. అంతకు ముందు అంబేద్కర్ విగ్రహానికి పూలదండ వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రతి నెలా ఎంసీ సమావేశం నిర్వహించాల్సి ఉండగా 3 నెలలకు ఒకసారి నిర్వహిస్తున్నారని దుబారా ఖర్చులు పెట్టి రైతులకు నష్టం చేస్తున్నారని ఆరోపించారు. ఇటీవల జరగిన సర్వసభ్యసమావేశానికి రూ.2.25 లక్షలు ఖర్చు చేసినట్లు లెక్కలు చూపారని, తీర్మాణం లేకుండా గోడ నిర్మిస్తున్నారని ఫిర్యాదులు చేస్తే అధికారులు చర్యలు తీసుకోవడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. చనిపోయిన, భూమి అమ్ముకున్న రైతుల పేర్లను జాబితా నుంచి తొలగించాలని సర్వసభ్య సమావేశంలో వెల్లడించాలని తెలియజేయాలని పేర్కొన్నారు. ఎండీ కరుణాకర్ తన జీతంతో పాటు ప్రయాణ భత్యం కింద ప్రతినెలా రూ.7,200లు తీసుకుంటున్నారని, ఋణం వాయిదా చెల్లించమని నోటీసు ఇచ్చారని తాను తీసుకున్న ఋణానికి సంబంధించి వాయిదాలు చెల్లించామని ఒక వాయిదా బకాయి ఉందన్నారు. తాను తప్పుడు పత్రాలు, పాసుబుక్కులు సమర్పించి ఋణం తీసుకున్నాట్లు రుజువు చేస్తే తన పదవిని వదులుకుంటానని రైతుల కోసం పని చేస్తున్న తనపై లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని అక్రమాల చేస్తే తనపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. వాస్తవాలు మాట్లాడుతూ చైర్మన్, ఎండీ తనపై కక్ష్యగట్టి తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని రైతుల పక్షాన పోరాడుతున్నానని ధర్మారెడ్డి పేర్కొన్నారు.

తపాలశాఖ సేవలపై అవగాహన సదస్సు

బెజ్జంకి, నవంబర్ 25, ప్రభాతవార్త : మండల పరిధిలోని బేగంపేట గ్రామంలో శుక్రవారం తపాలాశాఖ ఆధ్వర్యంలో తపాలా సిబ్బంది గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ తపాలాశాఖలో గల సుఖన్య సమృద్ధియోజన, సేవింగ్స్ స్కీం, జీవిత భీమా వంటి పథకాలపై అవగాహన కల్పించార

శ్రీకృష్ణ మందిరంలో వార్షిక బ్రహ్మోత్సవాలు

శ్రీకృష్ణ దేవాలయంలో ప్రత్యేక పూజలు చేస్తున్న తాళ్ల శ్రీనివాస్‌గౌడ్

షాబాద్, నవంబర్ 25, ప్రభాతవార్త :
మండలంలోని నాగర్‌గూడ గ్రామ సమీపంలో గల శ్రీకృష్ణ దేవాలయంలో 6వ వార్షికోత్సవ బ్రహ్మోత్సవాలు శుక్రవారం నుండి 55రోజుల పాటు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ చైర్మెన్ తాళ్ల శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. శుక్రవారం ఉదయం స్వామి వారికి వేద బ్రహ్మనులచే ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రజలు తదితరులు ఉన్నారు.

అవుశాపూర్‌లో ఆరోగ్య అవగాహన ర్యాలీ

అవుశాపూర్‌లో 61 వ జాతీయ ఫార్మసీ వీక్ సందర్భంగా అనురాగ్ యూనివర్శిటీ ఫార్మసీ విద్యార్థులచే ఆరోగ్య అవగాహన ర్యాలీని ప్రారంభిస్తున్న సర్పంచ్ కావేరి తదితరులు.

ఘట్‌కేసర్ రూరల్, నవంబర్ 25, ప్రభాతవార్త:
మండలంలోని అవుశాపూర్‌లో 61 వ జాతీయ ఫార్మసీ వీక్ 2022లో భాగంగా అనురాగ్ యూనివర్శిటీ స్కూల్ ఆఫ్ ఫార్మసీ ఆధ్వర్యంలో శుక్రవారం ఆరోగ్య అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనురాగ్ యూనివర్శిటీ స్కూల్ ఆఫ్ ఫార్మసీ డీన్ వసుధ బక్షితో పాటు గ్రామ సర్పంచ్ ఏనుగు కావేరి ఎన్ఎస్ఎస్ సెల్ యూనిట్ ఆఫీసర్ నవీన్ ఆధ్వర్యంలో జెండా ఊపి ఆరోగ్య అవగాహన ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ వై. కావేరి మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి ఆరోగ్యం పట్ల అవగాహన కల్గియుండాలని అన్నారు. వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు ఇల్లుతో పాటు ఇంటి పరిసరా ప్రాంతాలు పరిశుభ్రంగా ఉండేందుకు గ్రామస్తులు చొరవ చూపించాలని అన్నారు. పరిశుభ్రతతోనే వ్యాధుల వ్యాప్తిని ఆరికట్టవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో 120 మంది ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆఫీసర్ నవీన్‌తో పాటు యూనివర్శిటీ హెచ్ఆర్. రజిని, ఫార్మసీ ఇంచార్జి ఎపి. రావు, నిర్వహకులు రమాదేవి, హేమంత్, బి. నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

అంత్యక్రియలకు ఆర్థిక సహాయం

ఘట్‌కేసర్ రూరల్, నవంబర్ 25, ప్రభాతవార్త: మండలంలోని కొర్రెముల గ్రామంలో అనారోగ్యంతో మృతి చెందిన స్వర్గీయ మాజీ ఎంపీపీ భార్య రేణుక అంత్యక్రియల నిమిత్తం శుక్రవారం గ్రామ సర్పంచ్ ఓరుగంటి వెంకటేశ్‌గౌడ్ పదివేల రూపాయల ఆర్థిక సహాయం అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్‌తోపాటు ఉప సర్పంచ్ కందుల రాజు ముదిరాజ్, వార్డు సభ్యులు దయ్యాల ఆంజనేయులు, ఎరుకల దుర్గారాజు గౌడ్, పర్నాటి బాబు, జువ్వ స్వామి, స్థానిక నాయకులు మాటూరి రవి, యు. సత్యనారాయణ, వంగాల సురేందర్ తదితరులున్నారు.

దళితబంధు చారిత్రాత్మకం

ఆటోమొబైల్‌ను ప్రారంభించి దళితబంధు లబ్దిదారున్ని సన్మానిస్తున్న ఎమ్మెల్యే

ఆమనగల్లు, నవంబర్25, ప్రభాతవార్త:
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మాకంగా ప్రవేశపెట్టి అమలు చేస్తున్న దళితబంధు పథకం దేశ చరిత్రలోనే చారిత్రాత్మకమైనదని కల్వకుర్తి ఎమ్మెల్యే గుర్కా జైపాల్‌యాదవ్ అన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ దళితుల పక్షపాతిగా వ్యవహరిస్తూ వారి అభివృద్ధికి ఎంతగానో కృషి చేస్తున్నారని కొనియాడారు. ఆమనగల్లు మండల కేంద్రంలో దళితబంధు పథకం క్రింద ఏర్పాటు చేసిన ఆటోమొబైల్స్, ఆమనగల్లు పట్టణానికి చెందిన వస్పుల రాములు నూతన వాహనం కారును జడ్పిటిసి అనురాధపత్యనాయక్, మండల పరిషత్ వైస్ చైర్మన్ జక్కు అనంతరెడ్డి, మార్కెట్ చైర్మన్ నాలాపురం శ్రీనివాస్‌రెడ్డి, వైస్ చైర్మన్ తోట గిరియాదవ్‌లతో కలిసి శుక్రవారం ప్రారంభించి లబ్దిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం దళితబంధు పథకం లబ్దిదారులు ప్రభుత్వ ఆశయానికనుగుణంగా ఆర్థికంగా ఎదగాలని ఆశాభావం వ్యక్తం చేశారు. అంతకు ముందు ముర్తూజపల్లి గ్రామంలో టిఆర్ఎస్ పార్టీలో చేరిన పలువురు మహిళలు, పురుషులకు పార్టీ కండువా కప్పి స్వాగతించారు. కార్యక్రమంలో ఎంపిటిసి దోనాదుల కుమార్, మండల పార్టీ అధ్యక్షుడు అర్జున్‌రావు, కౌన్సిలర్ సోనజయరాంనాయక్, చుక్క నిరంజన్‌గౌడ్, జటావత్ రమేశ్, గుత్తి బాలస్వామి, సయ్యద్ ఖలీల్, ఎనుమళ్ళ రమేశ్, సాయిలు, దేరంగుల వెంకటేశ్, యాదయ్య పాల్గొన్నారు.

బిజెపి చేసిన కుట్రలు భగ్నం

-మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉప్పరి మహేందర్

కోట్‌పల్లి, నవంబర్ 25, ప్రభాతవార్త :
తాండూర్ శాసన సభ్యులు పైలెట్ రోహిత్‌రెడ్డి గారు తనకు డబ్బులు మరియు పదవులు ముఖ్యం కాదు అని బిజెబి వాళ్లు చేసిన కుట్రల ంభగ్నం చేసి మరియు తాండూర్ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేసి అత్యధిక నిధులు తీసుకుని వచ్చి తాండూర్ ప్రాంతంలోని అన్ని వర్గాలు మరియు అన్ని ప్రాంతాలు అభివృద్ధి చెందాలని పాటుపడడం జరుగుతుందని కోట్‌పల్లి మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉప్పరి మహేందర్ అన్నారు. శుక్రవారం నాడు కోట్‌పల్లి మండల కేంద్రంలో తాండూర్ ఎమ్మెల్యే పైలట్ రోహిత్‌రెడ్డి గారు చేసిన సేవలు తను స్వయంగా రాసిన కరపత్రం ఇంటింటికి ప్రజలకు అందించి సమాచారం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు లక్కాకుల మల్లేశం, సమ్మప్ప, గ్రామ కమిటీ అధ్యక్షులు శ్రీనివాస్ గుప్తా, ఉపాధ్యక్షులు మోసిన్, ప్రధానకార్యదర్శి సుశీల్‌కుమార్, అన్నాసాగర్ గ్రామ కమిటీ అధ్యక్షులు కృష్ణ, లింగంపల్లి గ్రామ కమిటీ అధ్యక్షులు అనంతరెడ్డి, బుగ్గాపురం గ్రామ ఇన్చార్జ్ నర్సింలుగౌడ్, కోటపల్లి యువజన నాయకులు మంగలి నాగేష్, దినేష్ కుమార్, రైతు సంఘం అధ్యక్షులు రత్నయ్య, శ్రీనివాస్‌గౌడ్, సతీష్, జి నర్సింలు, బి,బందయ్య, పాండు, అశోక్, బాల్‌రాజు, శేఖర్, అంజయ్య తదితరులు పాల్గొన్నారు

కోట్‌పల్లి మండల కేంద్రంలో తాండూర్ ఎమ్మెల్యే పైలట్ రోహిత్‌రెడ్డి చేసిన అభివృద్ధి పనులపై ఇంటింటికి తిరిగి కరపత్రం అందజేస్తున్న మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉప్పరి మహేందర్

పోచారం మున్సిపల్ ప్రజల అభ్యున్నతికి కృషి

-చైర్మన్ బి. కొండల్ రెడ్డి

-రూ.40 లక్షల నిధులతో పలు అభివృద్ధి పనులకు భూమిపూజ

పోచారం మున్సిపల్ 18 వ వార్డులో బస్తీ దవాఖానా ఏర్పాటు కొరకు భూమిపూజ చేస్తున్న చైర్మన్ బి. కొండల్ రెడ్డి తదితరులు

ఘట్‌కేసర్ రూరల్, నవంబర్ 25, ప్రభాతవార్త:
మున్సిపల్ ప్రజల అభ్యున్నతి కొరకు నిరంతరం కృషి చేస్తున్నట్లు చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి అన్నారు. పోచారం మున్సిపల్ పరిధిలోని 18, 2 వ వార్డుల్లో దాదాపు 40 లక్షల నిధులతో చేపట్టదలిచిన పలు అభివృద్ధి పనులకు చైర్మన్ కొండల్ రెడ్డి శుక్రవారం కొబ్బరికాయ కొట్టి పనులకు ప్రారంభోత్సవం చేశారు. 18 వ వార్డులో 15 వ ఆర్థిక సంఘం నిధులు 13 లక్షలు, సాధారణ నిధులు 7 లక్షలతో కలిపి మొత్తం 20 లక్షల అంచనా వ్యయంతో బస్తీ దవాఖానా ఏర్పాటు, తెలంగాణ క్రీడా ప్రాంగణం ఏర్పాటుకు చైర్మన్ కొబ్బరికాయ కొట్టి భూమిపూజ చేశారు. అదే మాదిరిగా మున్సిపల్ పరిధిలోని 2 వ వార్డులో దాదాపు 20 లక్షల నిధులతో బస్తీ దవాఖానా, తెలంగాణ క్రీడా ప్రాంగణం ఏర్పాటు కొరకు భూమిపూజ చేసినట్లు తెలిపారు. మున్సిపల్ ప్రజల కనీసా అవసరాలు తీర్చేందుకు తమ వంతు కృషిని కొనసాగిస్తున్నట్లు చైర్మన్ బి. కొండల్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నానావత్ రెడ్యానాయక్, కమిషనర్ ఎ. సురేశ్, కౌన్సిలర్లు బద్దం మమత రాణి, నర్రి ధనలక్ష్మి, మెట్టు బాల్ రెడ్డి, గొంగళ్ల మహేశ్, ఏ ఈ. నరేశ్, మున్సిపల్ టీఆర్ఎస్ అధ్యక్షుడు మందాడి సురేందర్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంటు బాలేశ్, బద్దం జగన్మోహన్ రెడ్డి, నర్రి కాశయ్య, మోటుపల్లి శ్రీనివాస్, బి. అయిలయ్య, ఆకిటి బాల్‌రెడ్డి, సామల బుచ్చిరెడ్డి, ఎ. మహేశ్, గోవింద్ నాయక్, వినయ్, శేఖర్, జైపాల్ రెడ్డి, సత్తిరెడ్డి, సత్యనారాయణ, మధుసూదన్, రాంబాబు, అయోధ్య, మెట్టు రాజు తదితరులు పాల్గొన్నారు.

పోడు భూములకు పట్టాలు ఇచ్చిన ఘనత కాంగ్రెస్‌దే

-డిసిసి మాజీ ఉపాధ్యక్షుడు బొలుసని భీంరెడ్డి

కుల్కచర్ల నవంబర్25,ప్రభాతవార్త :
పోడు బూములపై టిఆర్ఎస్ పార్టి రోజుకో మాట మాట్లాడుతుందని ప్రభుత్వం,ప్రభుత్వ పరంగా ఇచ్చిన భూములే కాకుండా ప్రజల జీవన విధానానికి సాగు చేసుకున్న బూములే పోడు భూములని డిసిసి మాజి ఉపాధ్యక్షుడు బొలుసని భీంరెడ్డి అన్నారు.గురువారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ పోడు భూముల పట్టాలపై తెలంగాణ ప్రభుత్వ ఉదాసీన వైఖరి రైతులపై కక్ష్య సాదింపు చర్యలేనని ఆయన ప్రభుత్వాన్ని విమర్శించారు.ఎంతోమంది నిరుపేదలు,గిరిజనులు,దేశదిమ్మరులు,వివిద ప్రదేశాల్లోని గొండులువారి జీవన బృతికి అటవీ ప్రాంతాల్లోని భూములను శ్రమటోడ్చి సాగుచేసుకుంటున్నారని ఇబ్బడి ముబ్బడిగా భూముల రేట్లు పెంచి ఆ భూములను ప్రభుత్వం లాక్కోవాలని ప్రయత్నం చేస్తోందని,గతంలో వీరికి కాంగ్రెస్ ప్రభుత్వం రక్షణ కల్పిస్తూ పట్టాలు అందజేసిందని ఆయన గుర్తుచేశారు.రాంరెడ్డిపల్లిలో చెంచు కుటుంబాలకు,కొత్తపల్లి చెంచు కుటుంబాలకు,బండవెల్కిచర్లలో,రాంపూర్‌లో అణగారిన వర్గాలకు అక్కడే వారి విద్యాభ్యాసం కొరకు పాఠశాలలు నిర్మించి జీవన విదానానికి ఏర్పాటు ఘనత కాంగ్రెస్ పార్టిదని అన్నారు.నేటి వరకు వాటికి భద్రత కల్పించకుండా ప్రభుత్వం తాత్సారం చేస్తోందని తెలిపారు.ఆనాటి ప్రదాని దివంగత ఇందిరాగాంధి రాంపూర్,కుస్మసముద్రం,చౌడపూర్ తదితర గ్రామాలలో స్వయంగా భూములు కొని పేదలకు పంచిందని చెల్లాపూర్,బండవెల్కిచర్ల గ్రామాల చెంచు కుటుంబాలకు మన్నెగూడ సమీపంలోని ప్రభుత్వ భూములలో స్థావరాలు ఏర్పరచి జీవనానికి మార్గం చూపిందని,కొత్తపల్లి,బండవెల్కిచర్ల గ్రామాలలో ఎక్కువగా ఉన్న చెంచులకు అక్కడే హస్టల్ వసతి కల్పించి విద్యాభివృద్ధికి కాంగ్రెస్ పార్టి బాటలు వేసిందని తెలిపారు.అట్టి వాటికి సర్వ హక్కులు కల్పించకుండా తెలంగాణ ప్రభుత్వం గుడ్డిగా పరిపాలిస్తోందని ఆయన విమర్శించారు.ఇకనైనా కళ్లు తెరచి వాస్తవాలు గమనించి ఎస్సి,ఎస్టి,బిసి అణగారిన వర్గాలు సాగుచేసుకుంటున్న భూములకు పట్టాలు కల్పించి తెలంగాణ ప్రభుత్వం నిజాయితీ చాటుకోవాలని సూచించారు.

గురుకుల పాఠశాలలో మైనార్టీ, ప్రెషర్స్ డే వేడుకలు

-పాల్గొన్న ఎంపిపి, జడ్పీటిసి, జడ్పీకోఆప్షన్ సభ్యులు, మైనార్టీ నాయకులు

శామీర్‌పేటలోని తెలంగాణ మైనార్టీ గురుకుల పాఠశాల (మేడ్చల్ బాలురు-1)లో భారత రత్న,కేంద్ర మాజీ విద్యామంత్రి డాక్టర్ మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని పురస్కరించుకుని మైనార్టీ డే, జాతీయ విద్యా దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపిపి డి.ఎల్లుబాయిబాబు, జడ్పీటిసి ఎం.అనితలాలయ్య, జడ్పీకోఆప్షన్ జహీర్, రాష్ట్ర నాయకులు ఎండి జహంగీర్, తదితరులు

శామీర్‌పేట, నవంబరు 25, ప్రభాతవార్త
శామీర్‌పేటలోని తెలంగాణ మైనార్టీ గురుకుల పాఠశాలలో భారత రత్న, కేంద్ర విద్యాశాఖ మాజీ మంత్రి డాక్టర్ మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని పురస్కరించుకుని మైనార్టీ డే, జాతీయ విద్యా దినోత్సవం సందర్భంగ ప్రెషర్స్ డే కార్యక్రమాన్ని కూడ నిర్వహించారు. శుక్రవారం శామీర్‌పేటలోని మైనార్టీ గురుకుల పాఠశాలలో ఆయన చిత్రపటానికి శామీర్‌పేట మండల ఎంపిపి డి.ఎల్లుబాయిబాబు, జడ్పీటిసి ఎం.అనితలాలయ్య, జడ్పీకోఆప్షన్ జహీర్, రాష్ట్ర నాయకులు ఎండి జహంగీర్‌లు పూలమాలలు వేసి స్మరించారు. దీనిలో మైనార్టీ డే, జాతీయ విద్యా దినోత్సవం సందర్భంగ ప్రెషర్స్ డే కార్యక్రమాన్ని పురస్కరించుకుని సాంస్కృతిక కార్యక్రమాలను విద్యార్థులు నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ మైనార్టీ గురుకుల పాఠశాలలు పేద విద్యార్థుల కోసం నాణ్యమైన విద్యను అందించటానికి మైనార్టీ గురుకుల పాఠశాలను తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిందని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు. విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు పాల్గొన్న అథితితులను, తల్లిదండ్రులను, విద్యార్థులను ఆకట్టుకున్నాయి. ప్రెషర్స్ డే సందర్భంగ కొత్తగా ప్రవేశం పొందిన విద్యార్థులకు స్వాగతం పలికారు. విద్యార్థులు మంచిగ చదువుకోవాలని, ఉన్నత విద్యను అభ్యసించాలని పలువురు సూచించారు. గత పరీక్షల్లో పదవత రగతి, ఇంటర్‌లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు మెమోంటో లను అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ ఎం.కృష్ణ, పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

చిల్కూర్ గురుకులంలో ఘనంగా ఇగ్నైట్ ఫెస్ట్

మొయినాబాద్, నవంబర్ 25, ప్రభాతవార్త :
ఇగ్నైట్ ఫెస్ట్‌తో విద్యార్థుల ప్రతిభ బయటికివస్తుందని రంగారెడ్డి మరియు హైద్రాబాద్ ప్రాంతీయస్థాయి సమన్వయ అధికారిణి డా. శారదా వెంకటేష్ అన్నారు. మొయినాబాద్ మండలంలోని చిల్కూర్ గ్రామ రెవెన్యూలోని తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఘనంగా ఇగ్నైట్ ఫెస్ట్ నిర్వహించారు, శుక్రవారం నాడు గురుకుల పాఠశాల రంగారెడ్డి మరియు హైద్రాబాద్ ప్రాంతీయస్థాయి సమన్వయ అధికారిణి డా. శారదా వెంకటేష్ ముఖ్య అతిథిలుగా హాజరయ్యారు, మొత్తం 16 గురుకుల పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులు పెద్ద ఎత్తున హాజరయ్యారు, ఇగ్నైట్ ఫెస్ట్‌లో విద్యార్థులు వక్తృత్వం, వ్యాసరచన, చర్చ, క్విజ్, మరియు స్పెల్.బి పోటీలు నిర్వహించారు, ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు అత్యంత ప్రతీభను కనపరిచారు, ఈ సందర్భంగా సమన్వయ అధికారిణి డా.శారద వెంకటేష్ మాట్లాడుతూ ఇగ్నైట్ ఫెస్ట్‌తో విద్యార్థుల ప్రతిభను వెలికీతీస్తున్నామని, ఈ ఫెస్ట్ ద్వార విద్యార్థులో ఉన్న ప్రతీభను గుర్తిస్తున్నామని తెలిపారు, విద్యార్థులు పోటా,పోటీలతో పాల్గొని రాష్ట్ర స్థాయికి ఎంపీకయ్యారు, ఈ పోటీల కు వికారాబాద్ సాంఘీక సంక్షేమ గురుకుల డిగ్రీ కళాశాల ఉపన్యాసకులు న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు, మోమిన్‌పేట్ ప్రధానాచార్యులు ఎస్ అనీత, సారధ్యం వహించారు, ఈ కార్యక్రమంలో బహుమతి ప్రధానోత్స బహుమతులను డా. శారదా వెంకటేష్, ప్రముఖ ఆర్థోఫిజీషియన్ డా. రాజ్, ఎచ్‌ర్‌సీ ఎమ్ శ్రీనివాస్‌రెడ్డిలు ముఖ్య అతిథులుగా పాల్గొని విజేతలుగా నిలిచిన విధ్యార్థులను అభినందించారు, సానుకూల ఆలోచనలు ఉంటే ఏదైనా సాధ్యమే అని ముఖ్య అతిథిలు విజేతలుగా నిలిచిన విద్యార్థులకు తెలిపారు, విద్యార్థి దశనుండే జీవిత లక్ష్యాలను ఎంచుకోవాలని, అక్ష్యం కోసం ఈ రోజే నుండే ప్రణాళికలు సిద్ధంచేసుకోవాలని అన్నారు, అన్ని విధాల విద్యార్థులకు సహకరించడానికే ఉపద్యాయులు ఉన్నారని తెలిపారు,

ఇంటి పన్నులు సకాలంలో చెల్లించేలా చర్యలు తీసుకోవాలి : డీఎల్‌పీఓ శంకర్‌నాయక్

కొడంగల్,నవంబర్ 25ప్రభాతవార్త
గ్రామాల్లో ఇంటి పన్నులు సకాలంలో చెల్లించేలా తగు చర్యలు తీసుకోవాలని డీఎల్‌పీఓ శంకర్‌నాయక్ అన్నారు.శుక్రవారం మండల పరిధిలోని అప్పాయిపల్లి గ్రామ పంచాయతీని సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు గ్రామపంచాయతీ ముందస్తు అనుమతి లేకుండా ఎలాంటి నిర్మాణాలు చేపట్టేందుకు వీలు లేదన్నారు.అలాగే ఇంటి పన్నులు సకాలంలో చెల్లించేలా గ్రామ సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు తగు చర్యలు తీసుకోవాలన్నారు.అలాగే లైసెన్సు ఫీజులు, హరిత నిధులు వసూలు చేసేలా దృష్టి సారించాలన్నారు.అనంతరం కంపోస్టు షెడ్డు వినియోగంను పరిశీలించి తడి చెత్త ద్వారా తయరైన వర్మి కంపోస్టును పరిశీలించారు.కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గీతాఠాకూర్,ఎంపీటీసీ రామునాయక్‌లతో నాటు వార్డు సభ్యులు,పంచాయతీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

అప్పాయిపల్లిలో నర్సరీని పరిశీలిస్తున్న డీఎల్‌పీఓ శంకర్‌నాయక్

ఆర్టీసీ బస్సుల్లో వికలాంగులకు ప్రత్యేక సీటు కేటాయించాలి

ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి :
ఆర్టీసీ బస్సుల్లో వికలాంగులకు ప్రత్యేక సీటు కేటాయించాలని పలువురు వికలాంగుల హక్కుల సంఘం నాయకులు డిమాండ్ చేశారు.శుక్రవారం వికారాబాద్ ఆర్టీసీ డిపో మేనేజర్ మహేష్ కుమార్‌కు భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కావలి నర్సిములు ఆధ్వర్యంలో కలిసి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ..ఆర్టిసి బస్సుల్లో సీటి మాదిరిగా,వికలాంగులకు ప్రత్యేక సీటు కేటాయించాలని,ఆ సీటులో వారే కూర్చొనిచ్చేల కండక్టర్‌లకు తగు సూచనలు,సలహాలు ఇవ్వాలని అదే విధంగా కాలం చెల్లిన బస్సులను దూర ప్రాంతలకు సర్వీస్‌లు నిలిపి వేయాలని లేకుంటే మొన్న అనంతగిరిలో జరిగిన ప్రమాదం దీనికి నిదర్శనం అని వినతి పత్రంలో కొరినట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్టిసి అధికారులు పద్మాకర్,అంజిలయ్య,భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కావలి నర్సిములు,ఐటిఐ కాలేజీ సీనియర్ అసిస్టెంట్ నర్సిములు,వివిధ వికలాంగుల సంఘం నాయకులు అనంత్ రెడ్డి,తుకారాం,జెర్ణయ్య,తదితరులు పాల్గొన్నారు.

ఏయూలో ఫార్మసీ వీక్..రక్తదానం శిబిరం

ఏయూలో రక్తదాన శిభిరాన్ని సందర్శిస్తున్న వీసీ రామచంద్రం

ఘట్‌కేసర్, నవంబర్ 25, ప్రభాతవార్త:
ఘట్‌కేసర్ మండలం వెంకటాపూర్‌లోని అనురాగ్ విశ్వవిద్యాలయంలో 61వ జాతీయ ఫార్మసీ వారోత్సవ సందర్భంగా శుక్రవారం రక్తదాన శిబిరం నిర్వహించారు. ఫార్మసీ విభాగం ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ యూనిట్-2 సహకారంతో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీతో కలిసి ఈరక్తదాన శిభిరం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఎన్ఎస్ఎస్ సెల్ యూనిట్-1 ఆధ్వర్యంలో ఆరోగ్య అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఏయూ ఉపకులపతి ఎస్.రామచంద్రం విచ్చేసి రక్తదాన శిభిరాన్ని ప్రారంభించారు. రక్తదానం చేయడం ద్వారా ఇతరుల ప్రాణాలను కాపాడావచ్చని ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో ఐఆర్‌సీఎస్ చైర్మన్ డాక్టర్ ఎ.నటరాజన్, ఎన్ఎస్ఎస్ సెల్ ప్రోగ్రామ్ సమన్వయకర్త డాక్టర్ చెన్నకేశ్ మల్లేశ, ఫార్మసీ డీన్ డాక్టర్ వసుధభక్షి, ఎన్పిడబ్ల్యు-2022 నిర్వహకులు డాక్టర్ రమాదేవి, డాక్టర్ హేమంత్, ఎన్ఎస ఎస్ సెల్ యూనిట్-2 ప్రోగ్రామ్ అధికారి ఎస్‌కె.నయాబ్‌రసూల్, యూనిట్- ప్రోగ్రామ్ అధికారి పి.నవీన్, డిపార్ట్‌మెంట్ సమన్వయకర్త ఎం.మురళీకృష్ణ, బాబాశంకర్‌రావు, వాలీంటర్లు పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక శోభకు దేవాలయాలు మూలం

-నూతన శివాలయ నిర్మాణాన్ని పరిశీలించిన ఎంపీపీ

శివాలయం పరిశీలిస్తున్న ఎంపీపీ

కొత్తూర్, నవంబర్ 25, ప్రభాతవార్త :
సమాజంలో ఆధ్యాత్మిక భావనను పెంపొందించే మహత్కార్యంలో దేవాలయాలు మూల స్తంబాలని కొత్తూర్ ఎంపీపీ పిన్నింటి మధుసూదన్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం మండలంలోని గూడూరు గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శివాలయాన్ని ఎంపీపీ మధుసూదన్‌రెడ్డి తదితరులు సందర్శించారు. ఈసందర్భంగా నిర్మాణానికి సంబంధించిన విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... గ్రామాల్లో ఆధ్యాత్మికతను వెల్లివిరిసేలా గ్రామస్థులు కృషి చేస్తుండడం అభినందనీయమని, ప్రతి ఒక్కరు ఆధ్యాత్మికతకు ప్రాముఖ్యత ఇవ్వాలన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రతి ఒక్కరి జీవితం అనునిత్యం ఉరుకులు పరుగులతో యాంత్రికంగా మారిన జీవితంలో చివరి మజిలీ భగవంతుడేనని, అందువల్ల భగవంతుని సదా స్మరించిన వారు ఎన్నడు చెడిపోరన్నారు. గ్రామాల్లో ఆధ్యాత్మిక శోభను ఉట్టిపడేలా చేయాలని, గ్రామస్థులు ఐకమత్యంతో దేవాలయాల్లో నిత్యపూజలు నిర్వహించుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో దేవాలయ కమిటీ అధ్యక్షుడు గూడూరు ఉపసర్పంచ్ దయానంద్‌గుప్తా, సర్పంచ్ బ్యాగరి సత్తయ్య, సర్పంచ్ రవినాయక్, ఉపసర్పంచ్ దశరథ్‌నాయక్, మాజీ గ్రామ కమిటీ అధ్యక్షుడు రవినాయక్, గ్రామస్థులు తదితరులు ఉన్నారు.

యాచారంలో మైనింగ్ జోన్‌కు వ్యతిరేకంగా నిరసన

మైనింగ్ జోన్ ఏర్పాటుకు వ్యతిరేకంగా నిరసన తెలుపుతున్న నాయకులు

యాచారం, నవంబర్ 25 ప్రభాతవార్త
మండలంలోని యాచారం, మొండిగౌరెల్లి గ్రామాల సరిహద్దులోని యాచారం గ్రామ రెవిన్యూ పరిధిలోని 141, 144 సర్వే నెంబర్లలో మైనింగ్ జోన్ ఏర్పాటు విషయమై అధికారుల తీరు పట్ల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. శుక్రవారం టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు కర్నాటి రమేష్‌గౌడ్ స్థానిక ప్రజలు, రైతులతో కలిసి మైనింగ్ జోన్ ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సన్న, చిన్నకారు రైతుల పొట్ట కొట్టే మైనింగ్ జోన్‌ను అడ్డుకుంటామన్నారు. ఈ విషయంలో ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి సైతం మైనింగ్ జోన్ ఏర్పాటు చేస్తే అడ్డుకుంటామని తేల్చి చెప్పారన్నారు. ప్రజలకు అండగా ఉంటై మైనింగ్ జోన్‌ను అడ్డుకుంటామని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అదే విధంగా రైతులు, ప్రజలతో కలిసి మైనింగ్ జోన్‌కు వ్యతిరేకంగా నిరసన వ్యక్తం చేశారు.కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి పాశ్చ భాషా, ప్రజాప్రతినిధులు, పార్టీ అనుబంధ సంఘాల నాయకులు, గ్రామశాఖ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, పార్టీ ముఖ్యులు, సర్పంచ్ బండమీది కృష్ణ, నాయకులు ఓరగంటి యాదయ్య, సత్యపాల్, కల్లూరి శివ, కాజు, సంపత్ పాల్గొన్నారు.

గ్రామపంచాయతీ కార్యాలయాన్ని సందర్శించిన ఎంపీడీవో విజయలక్ష్మి

రికార్డులను పరిశీలిస్తున్న ఎంపిడివో విజయలక్ష్మి

యాచారం, నవంబర్ 25 ప్రభాతవార్త
మండల పరిధిలోని గడ్డమల్లయ్యగూడ గ్రామపంచాయితీ కార్యాలయాన్ని శుక్రవారం మండల పరిషత్ అభివృద్ధి అధికారిణి విజయలక్ష్మి సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామపంచాయితీ రికార్డులను తనిఖీ చేశారు. పలు అభివృద్ధి పనులను పరిశీలించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలో పరిసరాల పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని సూచించారు.

ఘనంగా మహిబూబ్‌సూభానీ గంధోత్సవం

బ్యాంకు సేవలపై అక్షరాస్యత అవగాహన సదస్సు

చౌడాపూర్ నవంబర్25,ప్రభాతవార్త :

తెలంగాణ గ్రామీణ బ్యాంక్,చౌడపూర్ శాఖ మేనేజర్ సతీష్ ఆధ్వర్యంలో శుక్రవారం మండల కేంద్రంలో టిజిబి బ్యాంకు సదుపాయాల గురించి ప్రజలకు వివరించేలా అక్షరాస్యత అవగాహన సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించారు.మేనేజర్ సతీష్ మాట్లాడుతూ...బ్యాంకు ద్వారా లబ్ధిదారులు పొందే సేవలు ,ఖాతాలు తెరవడం,డిపాజిట్లు,అప్పు సదుపాయాలు, ప్రధానమంత్రి బీమా యోజన,ఎస్బిఐ జనరల్ మరియు ఎస్‌బిఐ జీవిత బీమా పథకాల గురించి ప్రజలకు వివరించి,బ్యాంకు సేవలు సద్వినియోగం చేసుకోవాలని మేనేజర్ తెలిపారు.జానపద కళాకారులు బ్యాంకుల యొక్క సేవలు,సదుపాయాల గురించి ప్రజలకు అర్థమయ్యే విధంగా పాటల ద్వారా ప్రజలకు వివరించారు.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా జడ్పిటిసి రాందాస్,సర్పంచ్ రంగారెడ్డి,ఎంపిటిసి శంకర్,పంచాయతీ కార్యదర్శి రాజిరెడ్డి,బ్యాంకు సిబ్బంది నవీన్,వెంకటేష్,ప్రశాంత్,హజీ,సిసి అరుణ,వివోఏలు రామకృష్ణ,మౌనిక,అలవేలు,గ్రామ నాయకులు ఉప సర్పంచ్ శివ కుమార్,నర్సింలు,అశోక్,గౌస్,డ్వాక్రా మహిళా సంఘం సభ్యులు,గ్రామస్తులు,పాల్గొన్నారు.

గడువు దాటిన పురుగు మందులను విక్రయించరాదు

-ఎఓ పద్మావతి

మందులను పరిశీలిస్తున్న ఎఓ పద్మావతి

బొంరాస్‌పేట్,నవంబర్25,ప్రభాతవార్త ః

గడువుదాటిన పురుగు మందులను విక్రయించరాదని మండల వ్యవసాయ అధికారి పద్మావతి ఫెర్టిలైజర్ షాప్ యాజమానులకు సూచించారు.శుక్రవారం నాడు మండల పరిధిలోని తుంకిమెట్లలోఉన్న నంది ఫెర్టిలైజర్స్ షాప్‌ను ఆమే సందర్శించి స్టాక్ రిజిస్టర్‌ను పరిశీలించి అవసరమైన సూచనలు చేయడం జరిగిందన్నారు.గడువుదాటిన పురుగు మందులు షాప్‌లో ఉండరాదని,వాటిని అమ్మిన షాప్ యాజమానులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.రైతులు కొనుగోలు చేసిన మందులకు కచ్చితంగా బిల్స్ ఇవ్వాలన్నారు.ఈకార్యక్రమంలో ఎఈఓ రేణుక పాల్గొన్నారు.

విద్యార్థులు ఉచిత ఫిజియోథెరపిని ఉపయోగించుకోవాలి

బొంరాస్‌పేట్,నవంబర్25,ప్రభాతవార్త ః

డాక్టర్ మల్లేషం అధ్వర్యంలో విద్యార్థులకు శుక్రవారం నాడు ఉచితంగా ఫిజియోథెరపి చేయడం జరిగిందని ప్రధానోపాధ్యాయులు పాపిరెడ్డి, వేణుగోపాల్ అన్నారు.ఈ ఫిజియోథెరపిని ప్రతి శుక్రవారం నిర్వహించడం జరుగుతుందని,విద్యార్థులు దీనిని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు,సిఆర్పిలు పాల్గొన్నారు.

అడవి బిడ్డలకు అండగా ఉంటా : ఎమ్మెల్యే

.ప్రజలతో మాట్లాడుతున్న ఎమ్మేల్యే పట్నం.

బొంరాస్‌పేట్,నవంబర్25,ప్రభాతవార్త :

బొంరాస్‌పేట్ మండలం గిర్కబాయితాండను ఎమ్మేల్యే పట్నం నరేందర్‌రెడ్డి స్వయంగా కాలినడకన తాండకు వెళ్ళి అక్కడ రోడ్డును పరిశీలించారు.ఈ సందర్భంగా అడవి బిడ్డలకు అండగా నేనుంటాను అని అన్నారు.తాండవాసులు గురువారం నాడు ఎమ్మేల్యే దృష్టికి తీసుకువేళ్ళగా సమాచారం తెలుసుకున్న అయన అందుకు వెంటనే తాండకు కాలినడకన వెళ్లి అక్కడ ఉన్న సమస్యలు ప్రధానంగా రోడ్డు,అంగన్‌వాడి పాఠశాల,వాగును ఎమ్మేల్యే పరిశీలించారు.సమస్యలను చూసిన ఎమ్మేల్యే వెంటనే అధికారులతో మాట్లాడి రోడ్డు పనులను వెంటనే చేస్తానని వారికి హమీ ఇచ్చారు.గత ఎన్నికలలో ఇచ్చిన మాటప్రకారం వంతెన నిర్మిస్తామని,అవసరమైన భవనాలు,తాండఅభివృద్ధి కోసం పనులను చేస్తామని అన్నారు.అనంతరం మండలాని చెందిన 13మంది లబ్ధిదారులకు 6లక్షల 15వేల 5వందల రూ,,ల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్,ఎంపిటీసి,పార్టీ నాయకులు యాదగిరి, మహేందర్‌రెడ్డి,సుదర్శన్‌రెడ్డి,నరేష్‌గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

హరితహారం చెట్లను నరికించిన సర్పంచ్

యాద్గార్‌పల్లిలో హరితహరం చెట్లను నరికి వేయించిన సర్పంచ్ పుట్ట రాజు ముదిరాజు

కీసర,నవంబరు25,ప్రభాతవార్తః

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా తీసుకున్న హరితహరం చెట్లను మండలంలోని యాద్గార్‌పల్లి గ్రామ సర్పంచ్ పుట్ట రాజు ముదిరాజు శుక్రవారం నరికివేయించారు,ఒకవైపు హరితహరం కింద మొక్కలను నాటాలని లక్షలు వెచ్చిస్తుంటే సర్పంచ్ చెట్లను నరికి వేయించడంపై గ్రామ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు.ప్రభుత్వ ఆదేశాలను తుంగలో తొక్కెస్తున్నారని ప్రజలు మండిపడుతున్నారు.హరితహరంలో నాటిన చెట్లను తన సొంత స్వలాభం కోసం సీఎం కేసీఆర్,ఎంపి సంతోష్‌కుమార్ ఆదేశాలను కూడా లెక్క చేయకుండా ప్రతి ఒక్కరికి అవసరమయ్యే వాయువు అందిస్తున్న 50 చెట్లను,100 చెట్ల కొమ్మలను నిర్దాక్షిణంగా నరికివేయించారు.స్థానిక ప్రజల ఫిర్యాదు మేరకు సమాచారం తెలుసుకు న్న ఫారెస్ట్ అధికారులు సర్పంచ్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఆర్థిక సహాయం అందజేసిన డిసిసిబి చైర్మన్ మనోహర్ రెడ్డి

చౌడపూర్ నవంబర్25,ప్రభాతవార్త :

మండల పరిధిలోని మరికల్ గ్రామానికి చెందిన కావలి శ్రీనివాసులు కుమార్తె మరణించడంతో వారి కుటుంబాన్ని పరామర్శించి ,కుటుంబానికి అండగా నేనున్నానంటూ ఐదు వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని డిసిసిబి చైర్మన్ మనోహర్ రెడ్డి బాధిత కుటుంబానికి అందజేశారు.ఈ కార్యక్రమంలో మొగులయ్య,నడిమింటి శివ కుమార్,పిఎసిఎస్ డైరెక్టర్ ఆశన్న, నర్సింలు,సాయిలు,రాజేందర్ రెడ్డి,చెన్నయ్య,తదితరులు పాల్గొన్నారు.

చేపల పంపిణీతో మత్స్యకారులకు చేయూత

వెల్జాల్‌లో చేపలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే జైపాల్ యాదవ్

కళ్యాణ లక్ష్మీ చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే జైపాల్ యాదవ్

తలకొండపల్లి నవంబర్25,ప్రభాతవార్త :

రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలోని మత్స్యకారులకు చేపపిల్లల పంపిణీతో వారికి చేయూతని అందిస్తుందని కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ అన్నారు. శుక్రవారం తలకొండపల్లి మండల పరిధిలోని వెల్జాల్,రాంపూర్ గ్రామాల్లో చేప పిల్లలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..వెల్జాల్ గ్రామంలోని సహదేవి సముద్రంలో రాంపూర్ గ్రామంలోని సూర్యారావు చెరువులో చేప పిల్లలను ఆయా గ్రామాల సర్పంచ్‌లు సంగీత శ్రీనివాస్ యాదవ్,శ్యాంసుందర్ రెడ్డిల ఆధ్వర్యంలో చేపలను పంపణీ చేశారు.మత్స్యకారుల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఏటా వందల కోట్ల రూపాయలు ఖర్చు చేసిందన్నారు.చేప పిల్లలను ఉచితంగా పంపిణీ చేయడంతో వారికి ప్రోత్సాహించినట్లు ఉంటుందని వారు మరింత అభివృద్ధి చెందింది ఎందుకు అవకాశం ఉంటుందని ఆయన అన్నారు.రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల కోసం పలు సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు జరుపుతున్నట్లు ఆయన తెలిపారు.అన్ని వర్గాల ప్రజలు కెసిఆర్ పాలనను హర్షిస్తున్నట్లు ఆయన చెప్పకోచ్చారు. అనంతరం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో టిఎస్ఎస్ ఓ ఆధ్వర్యంలో నిర్వహించిన మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఆయన చెట్లు నాటి ప్రారంభించారు. తెలంగాణ రాష్ట్రంలో మొక్కలను పెంచిన ప్రభుత్వం కేవలం టిఆర్ఎస్ ప్రభుత్వ మేనని ఇప్పటివరకు ఆ విధంగా ఏ ప్రభుత్వం కృషి చేయాలని కొనియాడారు.ఈ కార్యక్రమంలో వెల్జాల్ సర్పంచ్ సంగీత శ్రీనివాస్ యాదవ్,జిల్లా కో ఆప్షన్ సభ్యులు ముజాపూర్ రెహమాన్,మాజీ ఎంపిపి,టిఆర్ఎస్ సీనియర్ నాయకులు సిఎల్ శ్రీనివాస్ యాదవ్,ఎంపిటిసి అంబాజీ,రైతు కమిటీ అధ్యక్షుడు నరసింహ ,సింగిల్ విండో వైస్ చైర్మన్ కూన రవి,చంద్రయ్య హైమావతి,రామస్వామి,జూలపల్లి నాయకులు విజయ్ కుమార్ రెడ్డి,ఉప సర్పంచ్‌లు అజీజ్,మోహన్ రెడ్డి,రాంపూర్ యాదయ్య,దస్తగిరి,యాదయ్య,దేవాలయ కమిటీ చైర్మన్ శ్రీశైలంతో పాటు ఆయా గ్రామాల టిఆర్ఎస్ కార్యకర్తలు,పాల్గొన్నారు.

చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే

తలకొండపల్లి మండల కేంద్రంలోని దేవకి గార్డెన్‌లో శుక్రవారం మండలానికి మంజూరైన కళ్యాణ లక్ష్మి చెక్కులను కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ చేతుల మీదుగా పంపిణీ చేశారు.మండల డిప్యూటీ తహసీల్దార్ సంతోష్‌ల ఆధ్వర్యంలో మండలంలోని వివిధ గ్రామాలకు మంజూరైన చెక్కులను ఆయన లబ్ధిదారులకు అందజేశారు.ఈ సందర్భంగా జైపాల్ యాదవ్ మాట్లాడుతూ...ముఖ్యమంత్రి కెసిఆర్ మేనమామ రూపంగా ఆడబిడ్డల పిల్లలకు 1లక్ష 116 రూపాయలు పార్టీలకతీతంగా అందరికి అందించే ఆదుకుంటున్నాడని ఆయన అన్నారు.తెలంగాణ రాష్ట్రంలోని పథకాలు దేశంలో ఎక్కడ లేవని ఆయన కొనియాడారు.అనంతరం లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ సంతోష్,ఎంపిడివో శ్రీకాంత్,మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి,సర్పంచ్‌లు లలిత జ్యోతయ్య,చంద్రయ్య,రమేష్ యాదవ్ ,స్వప్న, భాస్కర్ రెడ్డి,హైమావతి రమేష్,కుమార్ రైతు కమిటీ అధ్యక్షుడు నరసింహతో పాటు ఆయా గ్రామాల కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

పోడు భూముల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలి

-గిరిజనుల ఆధ్వర్యంలో ర్యాలీ, ధర్నా తహసీల్దార్‌కు వినతి

కొడంగల్,నవంబర్ 25ప్రభాతవార్త

సర్వేల పేరుతో కాలఆయాపన చేయక ప్రభుత్వం తక్షణమే సాగులో ఉన్న పోడు భూములకు పట్టాలు అందించి సమస్యను పరిష్కారించాలని గిరిజన సంఘం నాయకులు కాంగ్రేస్ పార్టీకి చెందిన మున్సిపల్ కౌన్సిలర్ శంకర్‌నాయక్,కాంగ్రేస్ ఎస్టీ సెల్ అద్యక్షులు తార్యానాయక్,ఎల్‌హెచ్‌పీఎస్ జిల్లా అద్యక్షులు సూర్యానాయక్‌లు డిమాండ్ చేశారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల వైఖరిని నిరసిస్తు పోడు భూముల సమస్యలను పరిష్కరించాలనే డిమాండ్‌తో శుక్రవారం గిరిజనులు,గిరిజన మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి స్థానిక అంబేద్కర్ చౌరస్తా నుంచి తహశీల్దార్ కార్యాలయం వరకు నినాదాలతో నిరసన ర్యాలీ చేపట్టారు.అనంతరం అక్కడే భైఠాయించి తమకు పట్టాలివ్వాలని ఆందోళన చేపట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతు 2006 అటవీ చట్టాన్ని అనుసరించి సర్వేలతో కాలయాపన చేయకుండా ప్రభుత్వం వెంటనే సాగులో ఉన్న పోడు భూములకు పట్టాలివ్వాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వం పోడు భూములకు పట్టాలిస్తామని ప్రకటించిన అనంతరం రాష్ట్ర వ్యాప్తంగా పోడు భూముల పట్టాలకై 13 లక్షల ధరఖాస్తులు రాగా పోడు కమిటీ 6 లక్షల ధరఖాస్తులకు అమోదం తెలుపడం ఎంతవరకు సమంజసమన్నారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అటవీ భూములను కార్పోరేటర్‌లకు కట్టబెట్టాలనే దురుద్దేశ్యంతో పోడు భూముల పట్టాలు ఇవ్వక అట్టి భూముల్లో కందకాలు తవ్వి హరితహరం మొక్కలు నాటుతూ పోడు రైతులను అయోమయానికి గురి చేస్తుండడం సరికాదన్నారు.వందల సర్వే చేపట్టి మళ్ళీ సర్వేల పేరుతో ప్రభుత్వం పోడు రైతులకు అధికారులకు మద్య యుద్ధ వాతావరణం కల్పిస్తున్నదని ఆరోపించారు.మరో పక్క కొడంగల్ ప్రాంతంలో ఏళ్ళ కాలం నుంచి సాగులో ఉన్న పోడు రైతులకు పట్టాలు ఇవ్వకుండా అధికార పార్టీకి చెందిన వారికే పట్టాలు ఇవ్వాలని ప్రయత్నిస్తుండడం భావ్యం కాదన్నారు.పోడు భూముల పట్టాల ఎంపికలో పారదర్శకత పాటిస్తు అర్హులైన గిరిజనులకు పట్టాలు అందించాలని లేని పక్షంలో గిరిజన సంఘం అద్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు.ధర్నా కార్యక్రమానికి యువజన కాంగ్రేస్ రాష్ట్ర కార్యదర్శి కృష్ణంరాజు సంఘీభావం తెలిపారు.అనంతరం వివిధ డిమాండ్‌లతో కూడిన వినతిపత్రాన్ని తహశీల్దార్ బుచ్చయ్యకు అందజేశారు.కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు మాజీ సర్పంచ్ లక్ష్మణ్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

తహశీల్దార్ కార్యాలయం ముందు ఆందోళన చేస్తున్న గిరిజనులు

చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

-ప్రముఖ అంతర్జాతీయ ఆర్టిస్టిక్ రోలరు స్కేటర్ అనూప్ కుమార్

మేడ్చల్, నవంబర్ 25. ప్రభాతవార్త ః

ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో విద్యార్థులకు పాఠ్యాంశాల్లో క్రీడలను బాగం చేసి విద్యార్థులను ప్రోత్సహించాలని అర్జున అవార్డు గ్రహిత, ప్రముఖ అంతర్జాతీయ ఆర్టిస్టిక్ రోలరు స్కేటర్ అనూప్ కుమార్ యామ అన్నారు. గుండ్ల పోచంపల్లి మున్సిపల్ పరిధిలోని డీఆర్ఎస్ ఇంటర్నేషనల్ స్కూల్ ఆవరణలో స్పోర్ట్స్ మీట్ సీజన్ 1 పేరుతో అంతర్ పాఠశాలల విద్యార్థులకు క్రీడా పోటీలను నిర్వహించారు. నగరంలోని సుమారు వంద పాఠశాలల నుండి 1200 మంది విద్యార్థినీ విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొన్నారు. పోటీలను ప్రారంభించిన ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ నేటి సమాజంలో విద్యార్థులు పోటీ తత్వాన్ని ఎదుర్కొనేందుకు కేవలం విద్యనే కాకుండా క్రీడల్లో రాణిస్తే మానసిక ఉల్లాసం పెరిగి విద్యపై దృష్టి సారించే వీలు కలుగుతుందని అన్నారు. కాని నేడు విద్యార్థులు సెల్‌ఫోన్, టీవీ, కంప్యూటర్లపైనే ఆసక్తి కనబరుస్తూ క్రీడలపై దృష్టి సారించని మూలంగా మానసిక ఉల్లాసం కొరవడి అనారోగ్యం పాలవడమే కాకుండా అధిక వత్తిడికి లోనౌతూ ఏకాగ్రతను కోల్పోతున్నారన్నారు. జీవితంలో ఎప్పటికి వ్యక్తిని ఉత్సాహంగా ఉంచే శక్తి కేవలం క్రీడలకే ఉందని, కావున విద్యార్థుల్లో దాగి ఉన్న క్రీడా నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులో ఏదైన ఒక క్రీడలో ప్రోత్సహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా స్కేటింగ్, టేబుల్ టెన్నిస్, స్విమ్మింగ్, ఆర్చరీ, కరాటే పోటీల్లో గెలుపొందిన విద్యార్థినీ విద్యార్థులకు పాఠశాల ఫౌండ్ చైర్మన్ దయానంద్ అగర్వాల్ మెడల్, సర్టిఫికెట్‌లను అందజేశారు. కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్లు గార్వ్ అగర్వాల్ , అంజని కమార్ అగర్వాల్, ఫౌండర్ ప్రిన్సిపల్ ప్రసాద్ రావు, స్పోర్ట్స్ కో ఆర్డినేటర్ భరత్ కుమార్, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



క్రీడలను ప్రారంభించిన ప్రముఖ అంతర్జాతీయ ఆర్టిస్టిక్ రోలరు స్కేటర్ అనూప్ కుమార్

పవిత్రమైన అయ్యప్ప మాలధారణ స్వీకరణ

మాల ధరించిన స్వాముల దృశ్యం

చౌడపూర్ నవంబర్25,ప్రభాతవార్త :

మండల పరిధిలోని మరికల్ గ్రామంలో పవిత్రమైన అయ్యప్ప మాలధారణ కార్యక్రమాన్ని కృష్ణాజీ,సర్పంచ్ పాండురంగయ్య గురు స్వాములు నిర్వహించారు.శుక్రవారం మండల పరిధిలోని మరికల్ ,కన్మన్ కాల్వ,కొత్తపల్లి,చౌడాపూర్ గ్రామాలకు చెందిన 20మంది భక్తులు అయ్యప్ప మాల ధరించారు.అనంతరం గురు స్వాములు మాట్లాడుతూ...అయ్యప్ప మాల ఎంతో పవిత్రమైనందని అయ్యప్ప మాల ధరించిన వారు మండల దీక్షా కాల సమయంలో నియమ, నిష్ఠలతో అయ్యప్పను కొలుస్తారని,ఇరుముడులతో పంబ చేరుకుని,అక్కడి నుండి శబరిమల కొండకు కాలినడకన వెళ్లి ఇరుముడులు సమర్పిస్తారని తెలిపారు.అయ్యప్ప మాల ధరించడంతో దైవానుగ్రహం కలుగుతుందని భక్తుల నమ్మకమని గురు స్వాములు అన్నారు.గురుస్వాములతో పాటు రవి,యాదగిరి, చరణ్, శ్యామ్,మనోహర్,రాజు,తదితరులు మాలధారణ ధరించారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

-ఎంపిపి సత్య హరిశ్చందర్, ఎపిఎం శోభ

కుల్కచర్ల నవంబర్25,ప్రభాతవార్త :

రైతులు తెలంగాణ ప్రభుత్వం ద్వార ఏర్పాటు చేస్తున్న వరి కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపిపి సత్య హరిశ్చందర్,ఎపిఎం శోభ అన్నారు.శుక్రవారం వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల పరిదిలోని సాల్వీడ్ గ్రామంలో సెర్ప్ ఐకేపి ఆద్వర్యంలో ఏర్పాటు కాబడుతున్న వరిదాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంబించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వరిధాన్యానికి ప్రభుత్వం మద్దతు ధర ఇస్తుందని దళారులను నమ్మి మోసపోకుండా రైతులకు లబ్ది చేకూర్చే ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని అమ్మాలని,ధాన్యాన్ని బాగా ఆరబెట్టిన తర్వాతే కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలని తద్వార ప్రభుత్వ మద్దతు ధర లభిస్తుందని వారు రైతులకు సూచించారు.ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు కేబి రాజు.సర్పంచ్ బాలయ్య,టిఆర్ఎస్ పార్టి కుల్కచర్ల మండల అద్యక్షుడు శేరి రాంరెడ్డి,పిఎసిఎస్ డైరెక్టర్ కొండయ్య,గ్రామ సంఘం అద్యక్షులు,మహిళా సంఘాల సబ్యులు,రైతులు,సెర్ప్ సిబ్బంది పాల్గొన్నారు.

వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎంపిపి సత్య హరిశ్చందర్

పాఠశాలలను తనిఖీ చేసిన జిల్లా విద్యాధికారి

పాఠశాల ఉపాధ్యాయులతో మాట్లాడుతున్న డిఈఓ సురేంద్రరావు

ఆమనగల్లు, నవంబర్25, ప్రభాతవార్త: రంగారెడ్డి జిల్లా విద్యాధికారి సురేంద్రరావు శుక్రవారం పలు పాఠశాలలలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఆమనగల్లు, తలకొండపల్లి, కడ్తాల మండలాల ప్రభుత్వ పాఠశాలలు, కెజివిబి పాఠశాలలను ఆయన సందర్శించి పలు అంశాల గురించి తెలుసుకున్నారు. స్థానిక మండల విద్యాధికారి సర్దార్‌నాయక్ డిఈఓ పర్యటనలో పాల్గొని ఇక్కడి స్థితిగతులను వివరించారు. కడ్తాల మండలంలోని కెజివిబి పాఠశాలలో విద్యార్థుల విద్యా సామర్థ్యాలను పరీక్షించారు. అనంతరం పాఠశాలలో అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. కేంద్ర బృందం నిర్వహిస్తున్న తనిఖీలను అయన పరిశీలించారు. ఎంఆర్‌సిలో జరుగుతున్న బౌతికశాస్త్రం, హిందూ కాంప్లేక్స్ సమావేశాలలో ఆయన పాల్గొని అక్కడ పలు సలహాలు, సూచనలు అందజేశారు. అనంతరం తలకొండపల్లి మండలం సూర్యతండా, లక్ష్మితండా ప్రభుత్వ పాఠశాలలను ఆయన సందర్శించారు. ఆమనగల్లు మండలంలోని కస్తూరిభాగాంధి పాఠశాలను ఆయన సందర్శించి నాన్ టీచింగ్ సిబ్బంది పనితీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అంకితభావంతో పనిచేసి విద్యార్థుల ఆశయాలను నెరవేర్చాలని సూచించారు. పనితీరు మార్చుకోకపోతే తప్పనిసరిగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

మౌలిక వసతుల కల్పనకు అధిక ప్రాధాన్యత

సిసిరోడ్డును పరిశీలిస్తున్న ఆచారి, ప్రజాప్రతినిధులు

ఆమనగల్లు, నవంబర్25, ప్రభాతవార్త: ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డులలో మౌలిక వసతుల కల్పించి ప్రజలకు మెరుగైన సేవలందించాలని జాతీయ ఓబిసి కమీషన్ మాజీ సభ్యుడు, బిజేపి సీనియర్ నేత తల్లోజు ఆచారి సూచించారు. మున్సిపాలిటీలో ప్రజా సమస్యలను వెలికి తీసి వాటి పరిష్కారానికి తోడ్పడాలని ఆయన కోరారు. ఆమనగల్లు మున్సిపాలిటీ 9వ వార్డులోని హైదరాబాద్-శ్రీశైలం ప్రధాన జాతీయ రహదారి నుండి శ్రీవేంకటగిరి వేంకటేశ్వర ఆలయం ప్రధాన మార్గంలో 15 ఆర్థిక సంఘం నిధులు రూ.20లక్షలతో నూతనంగా నిర్మించిన సిసి రోడ్డును ఆయన శుక్రవారం స్థానిక చైర్మన్ రాంపాల్‌నాయక్, వైస్ చైర్మన్ భీమనపల్లి దుర్గయ్య, స్థానిక కౌన్సిలర్ సోనజయరాంనాయక్‌లతో కలిసి పరిశీలించారు. ప్రధాన దేవాలయాలు కల్గిన ప్రధాన రహదారి కావడంతో సిసి రోడ్డు ఆవశ్యకత గుర్తించి నిర్మించడం సంతోషదాయకమని ఆనందం వ్యక్తం చేశారు. ఈమేరకు చైర్మన్ రాంపాల్‌నాయక్ మాట్లాడుతూ దశల వారీగా మున్సిపాలిటీని అభివృద్ధి పరుస్తామన్నారు. సిసి రోడ్లు, అంతర్గత మురుగుకాల్వల నిర్మాణాలకు పెద్దపీఠ వేస్తున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు నాయకులు చెక్కాల లక్ష్మణ్, గోరటి నర్సింహ్మ, విజయ్‌కృష్ణ, చెన్నకేశవులు, శ్రీకాంత్‌సింగ్, బైకని శ్రీశైలంయాదవ్, వడ్డెరాజు, నయనాచారి, శేఖర్, సైదులు, మల్లేశ్, సాయి, హరినాథ్ తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి రైతుకు పోడు భూముల పట్టాలు అందిస్తాం

-సర్పంచ్ రాధికా సోమలింగం

పోడు భూముల ముగింపు సభలో మాట్లాడుతున్న సర్పంచ్ రాధిక సోమలింగం

కుల్కచర్ల నవంబర్25,ప్రభాతవార్త :

పోడు భూములు సాగు చేసుకుంటున్న అర్హులైన ప్రతి రైతుకు తెలంగాణ ప్రభుత్వం పట్టాలు అందిస్తుందని సర్పంచ్ రాధిక సోమలింగం అన్నారు. శుక్రవారం వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల పరిదలోని పీరంపల్లి గ్రామంలో పోడు భూముల సర్వే ముగింపు సభ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అర్హులైన రైతులకు పూర్తి హక్కులతో కూడిన పట్టాలు ఇచ్చేందుకు ప్రభుత్వం సుముఖంగా ఉందని త్వరలోనే గ్రామ సర్పంచుల అద్యక్షతన పోడు రైతులు,అటవీ అదికారులు,రెవెన్యూ అదికారులు,గ్రామ పెద్దల సమక్షంలో పూర్తి స్థాయి సర్వే నిర్వహించి పట్టాలిస్తుందని తెలిపారు.ఈ విషయమై సిఎం కేసిఆర్ ప్రత్యేక చొరవ తీసుకుని పరిష్కరిస్తారని ఎమ్మెల్యే మహేష్‌రెడ్డి ఇప్పటికే కసరత్తు ప్రారంభించారని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల రైతు బందు అద్యక్షుడు కేబి రాజు,ఎంపిడిఒ నాగవేణి,పంచాయతి కార్యదర్శి సంజీవ్ కమార్,వార్డు మెంబర్లు,పోడు రైతులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

జీవితాన్ని త్యాగం చేసిన త్యాగమూర్తి రమాబాయి

సమావేశంలో పాల్గొన్న మహిళాలు.

కొడంగల్ రూరల్,నవంబర్25,ప్రభాతవార్త ః

కొడంగల్ మండలం రావులపల్లి గ్రామంలో త్యాగమూర్తి రమాబాయి అంబేద్కర్ జీవితచరిత్రపై అంబెద్కర్ యువజన సంఘం అధ్వర్యంలో మహిళా సంఘాలకు అవగాహన కల్పించారు.రమాబాయి చేసిన త్యాగం ఆమే పడిన కష్టాలను,తన నాలుగురి పిల్లల్ని కూడా మనకోసం వారి కష్టన్ని ధారపోయడం జరిగిందని అన్నారు.ఆమే త్యాగంవలనే నేడు మనందరం స్వేచ్ఛగా జీవిస్తున్నమని అన్నారు.మహనీయురాలి ఆశయాలు ఆలోచనలను ముందుకు తీసుకుపోవాలంటే రమాబాయి,అంబేద్కర్ ఫోటోలు ప్రతి ఇంట్లో ఉండాలని మహిళాలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు రమేష్‌బాబు,హన్మంతు,శమప్ప,మహేష్,రవి,కిష్టప్ప,వెంకటయ్య,గ్రామపెద్దలు,కళాకారులు చిన్నయ్య,వెంకట్,అంబెద్కర్ సంఘం నాయకులు,సభ్యులు పాల్గొన్నారు.

సలీమ్‌కు శుభాకాంక్షలు తెలిపిన ఎంపీ రంజిత్‌రెడ్డి

పిఆర్ఓ సలీమ్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న ఎంపీ రంజిత్‌రెడ్డి

శంకర్‌పల్లి, నవంబర్ 25, ప్రభాతవార్త :

విద్యాశాఖ మంత్రి పిఆర్ఓ, జర్నలిస్ట్ ఎండీ సలీమ్ పాషాకు చేవెళ్ల ఎంపీ రంజిత్‌రెడ్డి వివాహ శుభాకాంక్షలు తెలిపారు. ఈనెల 20న వివాహం, 22న విందు జరుగగా ఎంపీ రంజిత్‌రెడ్డి శంకర్‌పల్లిలోని సలీమ్ నివాసానికి చేరుకుని వివాహ శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వాదించారు. అదేవిధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ జాతీయ మీడియా సలహాదారు దేవులపల్లి అమర్, బాసర ట్రిబుల్ ఐటీ విసి ప్రొఫెసర్ వెంకటరమణ, హైదరాబాద్ జర్నలిస్ట్ యూనియన్ అధ్యక్షులు శంకర్‌గౌడ్, రాష్ట్ర అక్రిడేషన్ కమిటీ సభ్యులు కోటిరెడ